# నాటకరంగం కలకాలం ఉండాలి - టీజీ వెంకటేష్

కర్నూలు | నంద్యాల
వార్త
17 ఏప్రిల్, 2023 సోమవారం పేజీలు 4

## తెలుగు నాటకరంగ దినోత్సవ వేడుకలు

**కర్నూలు విద్య, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** నాటక రంగం నిత్యకళ్యాణం పచ్చతోరణంలాగా నిత్యం వర్ధిల్లాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అభిలషించారు. నాటకరంగ అభివృద్ధికి తాను సహకారం అందిస్తూనే ఉంటానన్నారు. తెలుగునాటక రంగ దినోత్సవం వేడుకలు కర్నూలు సీ క్యాంపులోని టీజీవీ కళాక్షేత్రంలో నిర్వహించారు. ఆ కార్యక్రమానికి టీజీ వెంకటేష్ హాజరయ్యారు. ముఖ్య అథిధిగా జిల్లా కలెక్టర్ డా.సృజన విచ్చేశారు. టీజీ వెంకటేస్ మాట్లాడుతూ నాటక రంగం అభివృద్ధికి తాను చాలా కాలంగా సహకరిస్తున్నానన్నారు. ఇప్పటి వరకు రూ.3 కోట్లు నిధులు ఇచ్చానన్నారు. భవిషత్‌లో ఇంకా సహకరిస్తానన్నారు. 2లో



# యువగళం.. ఇది ప్రజాబలం..!

కష్టాలను కడతేర్చే పోరాటమై అన్యాయాన్ని ప్రశ్నించే గర్జన టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర 72వ రోజు పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం రాంపల్లి శివారుణ ఏర్పాటు చేసిన నైట్ క్యాంపు నుండి 7గంటలకు ప్రారంభమైంది. ఈ పాదయాత్రకు టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు శ్యాంబాబు,కర్నూలు జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు,మాజీ ఎమ్మెల్సీ కెఈ ప్రభాకర్,మాజీ ఎమ్మెల్యేలు అఖిలప్రియ,బిటి నాయుడు,టిడిపి నాయకుడు కోట్ల రాఘవేంద్రరెడ్డిలతో పాటు మరింత మంది టిడిపి మాజీ ఎమ్మెల్యేలు,నాయకులు నారా లోకేష్‌తో కలిసి పాదయాత్రలో అడుగులో అడుగై చీమలదండులా ముందుకు కదిలారు. అలాగే మండలంలోని టిడిపి నాయకులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్‌రాముడు,మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకట్రాముడుచౌదరి,మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేశ్వర్లు,జొన్నగిరి లక్ష్మణ స్వామి,రవికుమార్, సంగాల కృష్ణ,రాతన ఈరమ్మ,మైరాముడు,జిజి రాళ్ల సోమశేఖర్‌గౌడ్,బర్మా వీరేష్,మసాల శీను మరింతమంది తెదేపా నాయకులు పాదయాత్రలో భాగమై ఉత్సాహంగా ఉల్లాసంగా కదం తొక్కారు. పాదయాత్రలో నారా లోకేష్ చిన్నారులను, మహిళలను,వృద్దులను ఆప్యాయంగా పలకరింపులు..మరోవైపు యువతకు భరోసాని స్తూ..కష్టాలను చెప్పుకున్న వృద్దులకు,అభాగ్యులకు అభయమిస్తూ ముందుకు కదలిన తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అటు టిడిపి శ్రేణుల్లో ఇటు జనంలో ఉల్లాసంగా.. ఉత్సాహంగా..సాగింది. ఆదివారం ఉదయం 7గంటలకు నైట్‌క్యాంపు ప్రారంభమై పాదయాత్ర 8గంటలకు రాంపల్లి గ్రామానికి చేరుకుంది. రాంపల్లిలో నారా లోకేష్‌కు టిడిపి నాయకులు,మహిళలు, చిన్నారులు డ్రమ్స్,వాయిద్యాలతో హారతులతో ఘనస్వాగతం పలికారు.

**తుగ్గలి ప్రభాతవార్త :**

• వివరాలు 2లో



- 72వ రోజు పాదయాత్రలో నారా లోకేష్‌కు గ్రామగ్రామాన టిడిపి నాయకులు అపూర్వ స్వాగతం
- సమస్యలను వింటూ భరోసానిస్తూ ముందుకు కదలిన నారా లోకేష్ - ఏ ఊరు వెళ్లినా సమస్యలే స్వాగతం..ఎవరిని కదిలించినా కష్టాలే మొర - అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తాం
- విజయవంతమైన నారా లోకేష్ పాదయాత్ర - నారా లోకేష్‌కు వీడ్కోలు పలికిన తెలుగు తమ్ముళ్లు

## కర్నూలులో గంజాయి పండించవచ్చు..?

- కేసులు లేకుండా విచారణలతో సెటిల్
- గడచిన ఆరు నెలల్లో జిల్లాలో పోలీసు అరాచకం
- పోలీస్ స్టేషన్లో సొమ్ము చోరీ అయినా స్టేషన్ అధికారిపై చర్యలు శూన్యం
- పోలీసులపైనే కాల్పులు చేసిన నార్త్ ఇండియా దొంగలపై నామమాత్రపు కేసులు
- పోలీసు వ్యతిరేకంగా వార్తలు రాసిన మీడియా ప్రతినిధులపై వేధింపులు
- జిల్లాలో పోలీసుల పనితీరుపై తీవ్ర వ్యతిరేకత



**కర్నూలు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో గంజాయి పండించినా కేసులు ఉండవని పోలీసులు చెప్పకనే చెబుతున్నారు. నిందితులను వారం రోజులు అదుపులో ఉంచుకొని విచారణలు చేసి ఇళ్లకు పంపిస్తారు. ఈ విషయంపై మీడియాలో కథనాలు వచ్చిన డోంట్ కేర్. కర్నూలు జిల్లాలో పోలీసు యంత్రాంగం పనితీరు ఇలాంటి చాలా వివాదాలే ఉన్నాయి. నార్త్ ఇండియాకు చెందిన ఒక దొంగల గ్యాంగ్ కర్నూలు నగరంలో చోరీకి పాల్పడి పోలీసులపై కాల్పులు జరిపింది. ఆ కేసులో కూడా పోలీసులు అంతంత మాత్రమే పని చేశారు. ఇవన్నీ ఒకఎత్తైతే కేసులకు సంబంధించి స్టేషన్‌లో ఉంచిన 80 లక్షల విలువ చేసే సొమ్ము చోరీ జరిగితే స్టేషన్ అధికారిపై కనీస చర్యలు లేవు. ఒక నిందితున్ని రాత్రంతా పోలీసులు కుళ్లపొడిచి చనిపోయాడన్న అనుమానాలతో తీసుకెళ్లి ఆసుపత్రిలో జాయిన్ చేశారు. అందులో కనీస విచారణ కూడా లేదు. ఇలా ఒక్కటేమిటి చెప్పుకుంటూపోతే చాలానే ఉన్నాయి. ఇది ఇలా ఉంటే పోలీస్ శాఖకు వ్యతిరేకంగా కథనాలు రాసిన మీడియా ప్రతినిధులను జిల్లా వదిలి పారిపోవాలా అన్న పరిస్థితికి వచ్చేలా వేధించారు. ఇదంతా కర్నూలు జిల్లాలో ఎంతో కాలంగా జరుగుతున్న తంతు కాదు. గడచిన ఆరు నెలల కాలంలో జరిగిన పోలీస్ అరాచకం. వివిధ అంశాలలో మీడియాలో వచ్చిన వార్తాంశాల ఆధారంగా ఓ విశ్లేషణాత్మక కథనం... కర్నూలు జిల్లాలో గంజాయి పంట తరచుగా బయటపడుతూనే ఉంది. తాజాగా ఒక గంజాయి సాగుపై కేసు నమోదు చేయని వైనమిది. గోనెగండ్ల మండల పరిధిలో ఒక అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతున్న విద్యార్థి తన సొంత పొలంలో గంజాయి మొక్కలు నాటాడు. అమ్మకం సాగించాడు. ఆ గంజాయి అమ్మేందుకు తీసుకెళ్తూ కర్నూలు నగరంలో పట్టుబడ్డాడు. అప్పుడు అతనితోపాటు ముగ్గురు వ్యక్తులను కర్నూలు 3 టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని వారం రోజులపాటు స్టేషన్లో ఉంచుకొని విచారించారు. స్టేషన్లో 24 గంటలకు మించి ముద్దాయిలను ఉంచుకోకూడదు కదా అన్న ప్రశ్నకు ఇక్కడ సమాధానం ఉండదు. ఈ అదుపులోకి తీసుకోవడం, విచారించడం తదితర వివరాలు అన్ని ప్రధాన పత్రికల్లో కథనాలుగా వచ్చాయి, వారం రోజులు స్టేషన్లో ఉంచుకొని విచారించి కర్నూలు జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల్లో గంజాయి సరఫరా చేసే "బ్రో" అనే గంజాయి డాన్‌కు సంబంధించిన ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. అంతేగాక సదరు ముగ్గురు ముద్దాయిల నుండి ఎవరెవరు గంజాయి కొన్నారు... అన్నింటికీ మించి వారికి గంజాయి విత్తనాలు ఎవరిచ్చారు. ఎవరెవరు సహకరించారు, అన్న విషయాలు సేకరించి చాలామందిని పోలీసులు విచారించినట్లు సమాచారం. ఈ విషయంపై కథనాలు వచ్చిన విషయాలన్నీ బయటకు వెళ్లడైనా వారిపై కేసు లేకుండా వదిలేశారు. అదేమంటే ఆ కేసులో మానవత్వం చాటుకున్నామని ప్రచారం చేసుకున్నారు. ఈ విషయంపై కర్నూలు 3 టౌన్ సిఐ తబరేజ్ మాట్లాడుతూ ఈ కేసులో తీవ్రస్థాయిలో విచారణ చేశామని, కేవలం ఒక్క మొక్కను మాత్రమే పెంచారని, ఆ మొక్కను పోలీసులు పినికివేశారని చెప్పారు, అయితే మొక్క పొలంలో ఉంటే నిందితులు రవాణా చేస్తున్న గంజాయి ఏ మొక్క నుంచి వచ్చిందో చెప్పలేదు, చివరకు ఈ కేసులో క్రిమినాలిటీ లేదని తేల్చి చెప్పారు. ఆ విషయం తేల్చాల్సింది కోర్టు కదా అన్న విషయంపై ఆయన నుంచి సమాధానం లేదు. ఈ గంజాయి సాగుకు సంబంధించి కర్నూలు త్రీ టౌన్, కోడుమూరు, గోనెగండ్ల తదితర పోలీస్ స్టేషన్ల అధికారులతో పాటు ప్రత్యేక బృందాలు కూడా విచారణ జరిపాయి. అంటే ఈ కేసు విచారణలు పరిశీలనలు జిల్లా ఎస్పీ స్థాయిలో జరిగినట్లు అర్థమవుతుంది. అయినప్పటికీ ఆ విషయంలో కేసు నమోదు చేయకుండా వదిలేశారు. ముద్దాయిలు విద్యార్థులు కావున వారి భవిష్యత్తు దృష్ట్యా వదిలేసేయమని ఒక ప్రచారం. ఒక ముద్దాయి తండ్రి ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నారు కావున సాటి యూనిఫామ్ డిపార్ట్మెంట్ అన్న సానుభూతితో వదిలేసారు అని ఒక ప్రచారం. ఇలా రకరకాలుగా పోలీసుల నుంచి భిన్న కథనాలు వినిపించాయి. ఈ కేసులో సుమారు 20 మందిని విచారించినట్లు తెలుస్తోంది. ఎంత భారీ మొత్తంలో చేతులు మారి ఉంటే ఇంతగా బహిరంగమైన కేసులో కనీస స్థాయిలోనైనా కేసు కట్టకుండా వదిలేశారని పోలీసు శవాఖలో చర్చ జరుగుతుంది.

మరో కేసు మరింత విచిత్రంగా ఉంటుంది హర్యానాకు చెందిన ఒక దింగల ముఠా ఒక పెద్ద కంటైనర్ లారీలో దేశంలో సంచరిస్తుంది వారు చోరీచేసిన వస్తువులను కంటౌనర్‌లో వేసుకుంటూ వెళ్ళిపోతూ ఉంటుంది. అలా వెళుతూ కర్నూలు నగరంలో సంతోష్ నగర్ వద్ద ఒక ఏటీఎం ను దోచుకునే ప్రయత్నం చేశారు. వారు తప్పించుకునే ప్రయత్నంలో పోలీసులపైనే కాల్పులు జరిపారు. పోలీసులపై కాల్పులు జరిపే స్థాయి ముఠా అంటే ఎంత పెద్ద గ్యాంగ్ అర్థమవుతుంది ఆ విషయంపై పోలీసులు కేసు కట్టారు అయితే వారు ప్రయాణించిన కంటైనర్ ఓపెన్ చేయలేదు. కేసులో లారీ కంటైనర్ ముద్దాయిలు అన్నిటిని చూపినప్పటికీ కంటైనర్ ఓపెన్ చేయలేదు. కారణం ఏమిటంటే కంటైనర్ కు డిజిటల్ లాక్ ఉందట... ఆ లాక్ హర్యానాలో ఉన్న ఓనరు దగ్గర ఉందట... ఆయన రాలేరట అంటూ మీడియాకు నమ్మలేని విధంగా సమాచారం ఇచ్చారు.

• వివరాలు 2లో

## రోడ్డు ప్రమాదంలో మాజీ ఎమ్మెల్యే నీరజారెడ్డి మృతి

:- దిగ్భ్రాంతిలో ఆలూరు నియోజకవర్గ కార్యకర్తలు,అభిమానులు





**దేవనకొండ,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** ఆలూరు మాజీ ఎమ్మెల్యే పాటిల్ నీరజారెడ్డి(50) ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. దేవనకొండ మండలంలోని తెర్నేకల్ గ్రామానికి చెందిన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శేషిరెడ్డి భార్య మాజీ ఎమ్మెల్యే పాటిల్ నీరజారెడ్డి హైదరాబాద్ నుండి కర్నూలుకు తన కారులో వస్తుండగా గద్వాల్ జిల్లా బీచ్‌పల్లి సమీపాన కారు టైరు పగలడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో కారు పల్టీలు కొట్టి నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన నీరజారెడ్డిని కర్నూలులోని శ్రీ చక్ర ప్రైవేటు ఆసుపత్రికి తీసుకురాగ అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందింది. 1996లో నీరజారెడ్డి భర్త మాజీ ఎమ్మెల్యే శేషిరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. దీంతో ఆమె రాజకీయ రంగంలోకి ప్రవేశం చేశారు. 2004ఎన్నికల్లో పత్తికొండ నుండి కాంగ్రెస్ టికెట్ ఆశించినప్పటికీ టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి స్వల్పతేడాతో ఓటమిపాలయ్యారు. తిరిగి 2009ఎన్నికల్లో ఆలూరు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. తర్వాత కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైసిపిలో చేరారు. మరలా వైసిపి పార్టీకి రాజీనామా చేసి అనంతరం బిజెపి పార్టీలో చేరి ప్రస్తుత బిజెపి పార్టీ ఆలూరు ఇంచార్జ్‌గా కొనసాగుతున్నారు. ఆమెకు ఒక కూతురు ఉంది ఆమె అమెరికాలో ఉన్నారు. నీరజారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతిచెందారన్న వార్త విని నియోజకవర్గంలోని బిజెపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మరణం బిజెపి పార్టీకి తీరని లోటు అని నాయకులు పేర్కొన్నారు.

## ఆదోని వన్‌టౌన్ సీఐ విక్రమ్‌సంహా సస్పెండ్



**ఆదోనిటౌన్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త ;** ఆదోని వన్‌టౌన్ సీఐగా పనిచేస్తున్న విక్రమ్ సింహాను సస్పెండ్ చేస్తూ నూతన ఎస్పీ కృష్ణకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే.... కర్నూలు తాలూకా పోలీస్‌స్టేషన్‌లో 2021లో సీఐగా పనిచేస్తున్న సమయంలో పంచలింగాల చెక్‌పోస్టు వద్ద 105 కేజీల వెండి పట్టుబడింది. ఈ వెండిని ప్రభుత్వానికి అప్పగించడంలో సీఐ విక్రమసింఆ నిర్లక్ష్యంగా వ్యవహరించారని, అప్పుడు విధుల్లో ఉన్న సీఐ, ఎస్ఐ లక్ష్మినారాయణ, ఏఎస్ఐ భాస్కర్‌రాజులను నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ సస్పెండ్ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసులో ఉన్న 105 కేజీల వెండిని కర్నూలు తాలూకా పోలీస్‌స్టేషన్ నుంచి దొంగలించిన మహిళా హెడ్‌కానిస్టేబుల్ అమరావతి, కానిస్టేబుల్ రమణలను గత నెలలో అప్పటి ఎస్పీ సిద్ధార్థకౌశల్ అరెస్టు చేసి 105 కేజీల వెండిని స్వాధీనం చేసుకున్నారు. వారిని జైలుకు పంపిన విషయం విధితమే.

### విధుల పట్ల నిరలక్ష్యం చేసిన వారిపై సస్పెన్షన్ వేటు

- విధుల పట్ల నిరక్ష్యం వహించిన సిఐఎసై ఏఎసైలను సస్పెండ్ చేసినట్లు నూతన కర్నూలు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ కాంత్ తెలిపారు.వివరాల్లోకి వెళితే కర్నూలు తాలుకా పోలీసు స్టేషన్‌లో జరిగిన వెండి దొంగతనం పై ఆరా తీసి చర్యలు తీసుకున ్నట్ు్ల తెలిపారు.ఇది నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేఇ ఆయన పోలీసులకు తెలియజేశారు.

## శ్రీస్వామి అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్16,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో(సర్కారి సేవగా) జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్వఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు నిర్వహించారు.









## దాతలు దానాలుగా ఇచ్చిన స్థలాలపై నంద్యాల్లో రసాభసా

- అధికార పార్టీ నాయకులు అభివృద్ధి పేరుతో....
- పట్టణంలో ప్రభుత్వ, మున్సిపల్ స్థలాలకు రక్షణ కరువు



**నంద్యాల, ఏప్రిల్ 16, ప్రభాతవార్తః** జిల్లా కేంద్రమైన నంద్యాలలో భూ అక్రమణలు, భూ కబ్జాలు, రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ప్రైవేట్ స్థలాలు అయినప్పటికి కొంత మంది రాజకీయ అండదండలు పోలీస్ అధికారులు కూడ కొంతమంది ఈకబ్జాలకు సహకరించడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. సాయిబాబానగర్‌లో జరిగిన సంఘటన. మున్సిపల్ స్థలం విషయంలో జరిగిన గ్రామీణ ప్రాంతాల్లో కూడ భూ దందాలు జరుగుతున్నాయని ప్రజలు అరోపిస్తున్నారు. దాతలు ఇచ్చిన స్థలాలను కొంత మంది కబ్జాదారులు అక్రమణలు చేస్తున్నారు. జిల్లా కేంద్రమైన నంద్యాలలో భూ దందాలు, భూ అక్రమణలపై జిల్లా కలెక్టరుకు, జిల్లా ఎస్పీకి కూడ స్పందనలో అనేక ఫిర్యాదులు అందాయి. భూ అక్రమణ అర్జీదారులకు న్యాయం జరగకపోవడం కూడ పలువిమర్శలకు దారితీసింది. రామకృష్ణ విద్యాసంస్థల అధీనంలో ఉన్న 1.94 ఎకరాల స్థలంను కొంతభాగం రైతు బజార్ నిర్మాణానికి దాతలు ఇచ్చియున్నారు. మిగిలిన 40 సెంట్ల స్థలం వివాదాస్పదంగా మారింది. దానిపై కొంతమంది కబ్జాకు పాల్పడుతున్నారని ప్రముఖ న్యాయవాది లీగల్‌సెల్ మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి తులసిరెడ్డి అరోపించారు. రిట్‌పిటిషన్ నం.15412అఫ్1999 తేది 21-03-2006 హైకోర్టులో ప్రముఖ న్యాయవాది ఏరాసు అయ్యపురెడ్డి ఒక రిట్‌పిటిషన్‌ను దాఖలు చేశారు. అందులో 9వ పేజిలో వున్న వివరాల మేరకు ఆ స్థలంలో శాశ్వత కట్టాడాలు ఏవి నిర్మించకూడదని ఆ స్థలంలో విద్యార్థులు అడుకోవడానికి నడకకు, ఆటపాటలకు ఉపయోగించుకోవాలని ఉంది. అయితే ఆ ప్రాంతంలో ప్రహారిగోడ నిర్మిస్తుండడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఆదివారం మున్సిపల్ అసిస్టెంటు కమిషనరు పత్రికా విలేఖరుల సమావేశంలోమాట్లాడుతూ గత రెండు రోజులుగా జరుగుతున్న స్థల వివాదంలో ఉన్న రామకృష్ణ హైస్కూల్‌కుచెందిన 40 సెంట్ల స్థలంలో మున్సిపాలిటికి చెందినది అని ప్రకటించారు. విలేఖరులు అనాడు దాతలు ఇచ్చిన గిఫ్ట్‌డిడ్‌కు సంబంధించిన కాగితాలు ఉన్నాయా అంటూ మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మాణం జరిగిందా అంటూ, టెండర్ పిలిచారా ఏ తేదిన పిలిచారు అన్న ప్రశ్నలకు సమాధానం దాటవేస్తు ఈరోజు ఆదివారం, సోమవారం ఇంజనీరింగ్ సెక్షన్‌లో దీనికి సంబంధించిన కాగితాలు ఉన్నాయంటూ మీరు చుసుకోవచ్చని తెలిపారు.

# యువగళం..ఇది ప్రజాబలం..!

(మొదటి పేజీ తరువాయి) అలాగే రాంపల్లిలో నారా లోకేష్ మహిళలతో సమావేశం నిర్వహించారు. యువనేత లోకేష్ను కలిసి రాంపల్లి మహిళలు పలు సమస్యలను ఆయనకు విన్నవించారు. డ్వాక్రా మహిళలు అభయహస్తం పథకం కింద దాచుకున్న నగదును జగన్మోహన్రెడ్డి పక్కదారి పట్టించారని తెలిపారు. గ్రామాల్లో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి కల్పించాలని కోరారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని చెప్పిన జగన్ మహిళలను మోసగించారన్నారు. గ్రామాల్లో మద్యం ఏరులై పారుతూ మహిళల మాంగల్యాలు తెగేలా ఉన్నాయని తెలిపారు. మహిళలకు భద్రత కరువైందని దిశా చట్టం పేరుతో మహిళలను మోసగిస్తున్నారని వాపోయారు. మహిళల సమస్యలకు స్పందించిన నారా లోకేష్ గతంలో పాదయాత్రలో కల్లిబొల్లి కబుర్లు చెప్పి ఓట్లు వేయించుకున్న జగన్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్ని గాలికి వదిలేశారన్నారు. మద్యపాన నిషేధం చేసాకే మహిళలను ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్ రాబోయే ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని మహిళల వద్దకు ఓట్లు అడగడానికి వస్తారని ప్రశ్నించారు. మహిళల స్వయం ఉపాధికి అదనంగా నిధులు కేటాయించకపోగా వారు పొదుపు సంఘాల్లో దాచుకున్న సొమ్మును దొంగలించడం మరీ దారుణమన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అభయహస్తం పథకాన్ని కొనసాగిస్తాం,మహిళల భద్రతకు ఈశాన్య రాష్ట్రాల తరహాలో ప్రతిష్టమైన పద్ధతి కల్పిస్తాం,మహిళలు కోరిన విధంగా గ్రామీణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నారా లోకేష్ను సిపిఐ నాయకులు కలిశారు. రాంపల్లి గ్రామంలో 20సం॥లుగా సిసిరోడ్లు లేవని, వాటర్ ట్యాంకు పాడైపోయి శిథిలావస్థకు చేరుకున్నా ఎవరు పట్టించుకోవడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజీ కాలువల్లో పూడిక తీయక మురుగునీరు రోడ్డుపై పారుతోందని అధికారులు,నాయకులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో నారా లోకేష్ స్పందిస్తూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కి.మీ సిసి రోడ్లను నిర్మించామని అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి తాగునీరు అందించే పథకానికి శ్రీకారం చుడుతామన్నారు. గ్రామాల్లో డ్రైనేజీ ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 9.30గంటలకు నారా లోకేష్ పాదయాత్ర పెండేకల్ ఆర్ఎస్కు చేరుకుని అక్కడ స్థానికులతో నారా లోకేష్ భేటీ అయ్యారు. అలాగే రాంకొండ క్రాస్ రోడ్డు వద్ద యువకులతో సమావేశమై మాట్లాడారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు లేక బెంగళూరు,హైదరాబాద్ ఇతర రాష్ట్రాలకు యువకులు వెళ్లాల్సి వస్తుందన్నారు. పెండేకల్ ఆర్ఎస్ గ్రామంలో హైస్కూల్ బాలికలకు వసతి గృహం ఏర్పాటు చేయాలని కోరారు. మండల పరిధిలోని కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని దీంతో బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. పత్తికొండలో యువకులకు స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయాలని,పత్తికొండలో టామోటా జ్యూస్ ఫ్యాక్టరీ తెస్తామని జగన్మోహన్రెడ్డి హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పత్తికొండ,తుగ్గలి ప్రాంతాల్లో కంపెనీలు పెట్టి యువతకు ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయనను యువత కోరారు.

నారా లోకేష్ యువకులకు స్పందిస్తూ :- వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.30లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి రాష్ట్రంలో నిరుద్యోగ యువతను దారుణంగా మోసగించారని మండిపడ్డారు. ప్రైవేటు రంగంలో కొత్త కంపెనీలను రాష్ట్రానికి రప్పించకపోగా ఉన్న కంపెనీలను కమీషన్ల కోసం బెదిరించి పొరుగు రాష్ట్రాలకు తరిమేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వలసలు పోతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదన్నారు. టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏటా జాబు క్యాలెండర్ విడుదల చేస్తామని రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని,బస్సు సౌకర్యం లేని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తామని, రాయలసీమకు స్పోర్ట్స్ అకాడమీ తెచ్చి క్రీడలను ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. 11.45గంటలకు మారెళ్లకు పాదయాత్ర చేరుకుంది. అక్కడ స్థానిక టిడిపి నేతలు నారా లోకేష్కు ఘన స్వాగతం పలికారు. అనంతరం నారా లోకేష్ మారెళ్ల రైతులతో కాసేపు మాట్లాడారు. 12.55గంటలకి మద్యాహ్న భోజన విరామం స్థావరానికి చేరుకున్నారు. తిరిగి సాయంత్రం 4గంటలకు మారెళ్ల నుండి పాదయాత్ర ప్రారంభమై పార్టీ కార్యకర్తలకు,నాయకులకు అభివాదం తెలుపుతూ నల్లగుండ్ల వైపు కొనసాగింది. నల్లగుండ్ల తాండాలో మహిళలతో సమావేశమై పత్తికొండ నియోజకవర్గం నుండి నారా లోకేష్ పాదయాత్ర ఆలూరు నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుండడంతో నారా లోకేష్కు పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు నాయకులు,కార్యకర్తలతో కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు.

# కర్నూలులో గంజాయి పండించవచ్చు..?

(మొదటి పేజీ తరువాయి) చివరకు ఆ కంటైనర్ కేసు ఏమైంది కంటైనర్ ఓపెన్ చేయకుండా ఎందుకు ఉన్నారు కంటైనర్ మార్చారా అసలు ఆ కేసులో ఏం జరిగింది అన్న విషయాలు మీడియాకు వెల్లడించకుండా గోప్యంగా ఉంచారు. ఇంకో విశేషం ఇంకో విధంగా ఉంది. కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు ట్రాక్టర్లు దొంగతనం చేశారంటూ తెలంగాణకు చెందిన ఒక వ్యక్తి తీసుకువచ్చి స్టేషన్లో రాత్రంతా కుల్లబొడిచారు. అతను చనిపోయాడు. అన్న అనుమానంతో స్టేషన్కు అతి సమీపంలో ఉన్న ఒక ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. అతను కోలుకున్నాడు ఆ విషయంపై మీడియాలో కథనం వచ్చింది. ఆ విషయంపై విచారణ చేశారా అని కర్నూలు డిఎస్పి మహేష్ను ప్రశ్నించగా మీరు రాసిన అన్ని కథనాలపై విచారిస్తామా అంటూ ఎదురు ప్రశ్నించారు. ఏది ఏమైనా ఆ నిందితున్ని స్టేషన్లో కొట్టి హాస్పిటల్లో అడ్మిట్ చేయడంపై ఎలాంటి చర్యలు లేవు. ఇంకో కేసు ఎవరైనా ముక్కున వేలేసుకునే విధంగా ఉంటుంది కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్లో అక్రమ రవాణాకు సంబంధించిన కేసులో రూ. 80 లక్షల విలువ చేసే 105 కిలోల వెండి వస్తువులు చోరి అయ్యాయి. ఆ విషయంపై కేసు నమోదు చేశారు. ఓ మహిళా హెడ్ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్తో పాటు బయట వ్యక్తులు ఇద్దరిపై కేసు నమోదు చేశారు, అసలు స్టేషన్ హౌస్ ఆఫీసర్పై కనీస చర్య కూడా లేదు, మరి ఇందులో ఉన్న మతలబు ఏంటి.. ఎంత అన్న విషయంపై బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్త ఎస్పీ ఆ విషయంలో ఇద్దరిపై ఆదివారం వేటు వేశారు.

పోలీస్ డిపార్ట్మెంట్ ఫెయిల్యూర్ పై వార్తా కథనాలు రాస్తే మీడియా ప్రతినిధులపై వేధింపులు జరిగాయి. కర్నూలు నగరంలో "ఆన్లైన్ మట్కా" అని ఒక ఇంగ్లీష్ పత్రికలకు పరిశోధనాత్మక కథనం వచ్చింది. ఆ కథనంపై రాష్ట్ర పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుంచి జిల్లా హెడ్ క్వార్టర్స్ను వివరణ కోరారు. ఆ విషయంలో సదరు పాత్రికేయున్ని రకరకాలుగా వేధించారు. మరో ప్రముఖ తెలుగు దినపత్రిక పరిస్థితి అలాగే జరిగింది. పోలీస్ కార్యాలయం కాంపౌండ్లోకి జర్నలిస్టులకు ప్రవేశం లేదు.. కాంపౌండ్ గేటు దగ్గర ఆపుతారు.. నేను జర్నలిస్టును అధికారులను కలిసేందుకు వెళ్తున్నాను అని చెబితే... అలా కాదు నీవు కలవాల్సిన అధికారి నిన్ను రమ్మంటేనే నువ్వు వెళ్ళాలి... నిన్ను రమ్మన్న అధికారి మాకు చెప్పాలి అప్పుడే మేము లోనికి అనుమతిస్తాం అన్న విధానం పెట్టారు. ఆ విషయంపై తెలుగు పత్రిక ప్రశ్నించింది. సంబంధిత పాత్రికేయుడినే కాక ఆ పత్రిక ఇన్చార్జిని సైతం వేధించారు. చివరికి ఆయన క్షమాపణ చెప్పడంతో పరిస్థితి సద్దుమణిగిందని తెలుస్తోంది. మరో పత్రిక పాత్రికేయుడు పోలీస్ స్టేషన్లో విజువల్స్, ఫొటోస్ తీశాడు. అక్కడి సీఐ అతని చేతిలో ఉన్న సెల్ ఫోన్ లాక్కొని అతను తీసిన ఫోటోలు వీడియోలను డిలీట్ చేసి, సెల్ అతనికి ఇచ్చి పంపించేశారు. ఆ విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయం వరకు వివాదం వెళ్లింది. జిల్లా పోలీస్ అధికారులను విచారించి క్షమాపణలు చెప్పించినట్లు తెలుస్తోంది. తాజాగా మరో పత్రిక పాత్రికేయుడు పోలీస్ డిపార్ట్మెంట్ నిర్వహించే పెట్రోల్ బంకులో అక్రమాలు తిరుగుతున్నాయన్న కోణంలో పరిశోధన నిమిత్తం వెళ్ళాడు. అక్కడి పోలీసులు అతని పట్ల దురుసుగా ప్రవర్తించారు. ఆ విషయంపై ఎస్పీ కార్యాలయంలో ఉన్న ఒక అధికారికి ఫిర్యాదు చేయగా అతని విచారిస్తానని చెప్పి కొద్దిసేపటికి నీ పైనే కేసు పెడతారు అని బెదిరించారు. ఇలా ఒకటి, రెండు కాదు గడచిన ఆరు నెలలుగా కర్నూలు జిల్లాలో పోలీస్ అరాచకత్వం సాగింది. ఇందులో రాజకీయ నాయకుల పాత్రనామ మాత్రమే. కేవలం జిల్లా పోలీస్ యంత్రాంగంలో ఉన్న కొందరు వ్యక్తులు ఒక కోటరీగా ఏర్పడి ఈ వ్యవహారాలన్నీ నడిపించారని విమర్శలున్నాయి. ఇప్పుడు కొత్త ఎస్పీ రావడంతో ఈ అరాచకాలపై పోలీసు డిపార్ట్మెంట్లో చాలామంది బహిరంగంగా మాట్లాడుతున్నారు. మరి ఈ ఎస్పీని సదర్ కోటరీ తమ ప్రలోభాలతో పోలీస్ అరాచకానికి సహకరించేలా చేస్తుందా... లేక కొత్త ఎస్పీ విచారించి ఇందులో వాస్తవాలను వెలికి తీసి పోలీసు డిపార్ట్మెంట్ పై ప్రజల్లో ముఖ్యంగా పోలీసు డిపార్ట్మెంట్ పై పోలీస్ సిబ్బందికే విశ్వసనీయత పెరిగేలా చేస్తాడా... అన్న విషయంపై జిల్లాలో ఆసక్తి నెలకొంది

## పలుకూరులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం



బనగానపల్లెరూరల్, ఏప్రిల్16, ప్రభాత వార్త: బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పలుకూరు గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి ఆదివారం నిర్వహించారు. అదే విధంగా గుండం శేషిరెడ్డి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్లను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైఎస్ జగన్మోహన్రెడ్డి పరిపాలనలో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఐదు ప్రశ్నలతో కూడిన బుక్లెట్ అందిస్తూ ప్రతి ఇంటి దగ్గర వైఎస్ జగన్మోహన్రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు అతికించారు. ఈ సందర్భంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్రెడ్డిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే విధంగా బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రానున్న 2024 ఎన్నికల్లో వైసీపీకి ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ వడ్డే వెంకటేష్, వలంటీర్ శిరీషా, గృహసారథులు మన్నెం రాంబాబు, గజ్జల వెంకటేష్, మైనార్టీ నాయకులు పీరా, వలి, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్

మద్దికెర, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : పదవ తరగతి పూర్తయిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష అయినటువంటి, పాలిసెట్కు ప్రిపేర్ అయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత ఎంసెట్ కోచింగ్ ఇవ్వబడునని ఆపద్బాందవ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చొక్కా సునీల్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ నుండి ఆపద్బాందవ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత ఎంసెట్ కోచింగ ఇవ్వడం జరుగుతుందని ఈ కోచింగ్కు వచ్చిన వారికి స్టడీ మెటీరియల్ పూర్తిగా ఉచితంగా అందిస్తామన్నారు. గుంతకల్ పట్టణంలోని ఇండియన్ బ్యాంక్ దగ్గర గౌతమ్ స్టడీ సర్కిల్ నందు కోచింగ్ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 8247452174,9010461033ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన కోరారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అందించిన వైసీపీ ప్రభుత్వం ; వైసీపీ నాయకులు



కౌతాళం, ఏప్రిల్16, ప్రభాతవార్త ; ప్రజా సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో పార్టీలకు అతీతంగా ప్రజలకు అందించడం జరిగిందని వైఎస్సార్సీపీ నాయకులు, సర్పంచ్ పాల్దినకర్, మాజీ ఉప సర్పంచ్ ఉమాపతి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం కౌతాళంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని వైఎస్సార్సీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు, విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. ఇందులో అమ్మ ఒడి, రైతు భరోసా, జగనన్నతోడు, సచివాలయాల ఏర్పాటు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. వీటితో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నకు మరోసారి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను, కర పత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ వడ్డే ఉసేని, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా లోకేష్ను కలిసిన తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు

- మంత్రాలయం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వివరించిన సురేష్నాయుడు



కౌతాళం, ఏప్రిల్16, ప్రభాతవార్త ; టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఆదివారం పత్తికొండ నియోజకవర్గంలో కొనసాగుతుంది. మంత్రాలయం నుంచి టీడీపీ తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్నా యుడు నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, పార్టీని అధికారంలోకి వచ్చేలా చేయాల్సిన కార్యాచరణ తదితర విషయాలపై చర్చించారు. ప్రజలు వైసీపీ ప్రభుత్వ పాలన పట్ల అసంతృప్తిగా ఉన్నారని, టీడీపీపార్టీకి ఓటు వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తూ ముందుకెళ్తున్నట్లు చెప్పారు.

## 'తోళ్లమడుగులో విస్తృంగా మానమ్మకం నువ్వే జగన్ ..'



కొలిమిగుండ్ల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : మండలంలోని తోళ్లమడుగు గ్రామంలో వైసీపీ పార్టీ ఆదేశాలమేరకు ఆపార్టీ గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు శ్రీనివాసుల, సోమయ్య, మనోహర్, పెద్ద వెంకటరాముడు తదితరులు మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించారు. మరోవైపు మండలంలోని పెట్నికోట గ్రామంలోను మానమ్మకం నువ్వే జగన్ ..., జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎవరేమనుకుంటే మాకేంటి.....



మిడుతూరు, ఏప్రిల్16, ప్రభాతవార్త ; మండలంలోని జలకనూరు గ్రామంలో అధికార పార్టీకి చెందిన రెండు వర్గాలు పోటాపోటీగా కార్యక్రమాలు చేపట్టి ఎవరేమనుకుంటే మాకేంటి అన్నట్లుగా తమ మధ్యనున్న బేధాభిప్రాయాలను ప్రజలకు చెప్పకనే చెబుతున్నారు. జలకనూరు గ్రామంలో ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే తోగరు ఆర్థర్ ఆదేశాల మేరకు అంటూ వైకాపా పార్టీకి చెందిన రెండువర్గాలు గృహాలకు వెళ్లి మా నమ్మకం నీవే జగన్, జగనన్నే మా భవిష్యత్.... అనే కార్యక్రమాలు చేపడుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కన్నా మా వర్గ విభేధాల అభివృద్ధి గుర్తింపు ధ్యేయంగా కింది స్థాయి నాయకులు కలిసి లేకున్నా ఇలా చేయడం వల్ల ప్రజల్లోకి ఎలాంటి సమాచారం వెళ్తుందోననే విషయం పట్టించుకునే వారు లేక అధికార పార్టీ నాయకులు ఏమీ పట్టనట్లు తమ పని తాము చేసుకోబోతున్నారు. ఈ గ్రామంలో నెలకొన్న పరిస్థితి భవిష్యత్లో నియోజకవర్గంలో కూడా కొనసాగడం పరిపాటయితే ఎలాంటి పరిణామాలు దారితీస్తాయో, ఎలాంటి ఫలితాలు ఎదురుచూడాల్సి వస్తుందో... భవిష్యత్లో ఆ ప్రభావం ఎవరిపై పడనుందో వేచి చూడాలి.

## కుందమాల (ఉత్తమ రామాయణం) పుస్తక అవిష్కరణ

నంద్యాల విద్య, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: నంద్యాల జిల్లాలో కవులకు కొరత లేదని కవులు రచించే పుస్తకాలు విద్యార్థులు చైతన్యాన్ని స్పూర్తిని నింపేవిధంగా కుందమాల (ఉత్తమ రామాయణం)లో ఎంతో విలువైన నైతిక విలువలు కలిగిన పుస్తకంగా ఉందని రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సూరన సారస్వత సంఘం అధ్వర యంలో అడిటోరియంలో డా.కె శ్రీదేవి రచించిన కుందమాల పుస్తకాన్ని అవిష్కరించి ప్రముఖ కార్డియాలజి డా.రామేశ్వర్రెడ్డికి పుస్తకాన్ని అంకితం చేశారు. డా.దివీ హైగ్రీవాచారు ్యలు పుస్తక సమీక్ష చేస్తు ఈపుస్తకంలో సీతను తన రథంపై తీసుకుపోతున్న సమయంలో లక్ష్మణుని మనోవేదన చక్కగా అవిష్కరించారన్నారు. డా.పోలేపల్లె బాలవర ప్రసాద్ రచించిన ఆధునిక కావ్యాలల్లో శిల్పం గురించి ప్రసంగించారు. రామాయణం గురించి చక్కటి విశ్లేషణతో కుందమాల పేరుతో మంచి కావ్యాన్ని రచించిన రచయిత్రీ శ్రీదేవిని కవులు సత్కరించారు. సమావేశంలో డా.కళామురళీ, డా.గెలివి సహదేవుడు అన్నెం శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ అధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం



బండిఆత్మకూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: మండలంలోని జిసి పాలె ం గ్రామంలో సర్పంచ్ శోభారాణి అధ్యక్షతన ఆదివారం నంద్యాల రోటరీక్లబ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఇండియన్ ఉమెన్స్ అధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షులు డా. జి.రవికృష్ణ ప్రారంభించారు. గ్రామంలో ప్రజలకు బిపి, షుగర్, జ్వరం జలుబు దగ్గు, బ్లడ్టెస్టు ్లలు సాధారణ పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో రోటరీక్లబ్ ప్రసిడెంట్ డా.అనిల్కుమార్, డా.వసుధారాణి, డా.వి హరిత, డా.సునీత, డా.మురళీ, డా.మాధవి, శ్రీకాంత్, డా.కీర్తిరెడ్డి, డా. చంద్రశేఖర్రెడ్డి, డా.మురళీధర్రెడ్డి, వైద్య సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్16, ప్రభాతవార్త : శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు ఎన్.అరుణ కల్యాణి మరియు వారి బృందం, కృష్ణ జిల్లా వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ నృత్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోమహగణపతిం, శివపాదమంజీనాదం, ఓంకారం, అయిగిరినందిని తదితర గీతాలకు తెబినయనాయక్, వంశిక, కృష్ణవేణి, పుణిత్నాయక్, శారద, తదితరుల నృత్యప్రదర్శన చేసారు. కాగా ఈనిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## గోశాల నిర్మాణానికి విరాళం

మద్దికెర, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోర్కెలు తీర్చే దేవుడు ఆరోగ్య ప్రధాత కోరిన కోర్కెలు తీర్చు దేవుడు సంతాన ప్రాప్తి శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో గోశాల నిర్మాణానికి రూ.20వేలు అగ్రహారం గ్రామానికి చెందిన బండారు శివన్న కుమారుడు బండారు విజయ్ హెచ్పి పెట్రోల్ బంక్ ఓనర్ ఆలయ నిర్వాహకులు ఎస్ విజయప్రసాద్ యాదవ్కు అందచేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు జయరాంరెడ్డి, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ను కలిసిన టిడిపి మండల ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరి



తుగ్గలి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : యువగళం పాదయాత్రలో భాగంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ను తుగ్గలి టిడిపి మండల ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరి ఆదివారం మారెళ్లలో మద్యాహ్న భోజన విరామం సమయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నారా లోకేష్ ఆయనతో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించడం జరిగిందని ఆయన తెలిపారు.

## వలయ దారిలో మొక్కల పేంపకంపై ప్రత్యేక శ్రద్ద



శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్16, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు మరియు క్షేత్రాన్ని మరింతగా సుందరీకరించేందుకు శ్రీశైలంక్షేత్రపరిదిలో ఆదివారంనాడు శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి సుద్దకుంట లవన్న వలయ దారిలో కదంబం, వేప, మర్రి, రావి, జువ్వి, కానుగ, ఆకాశమల్లి, పెద్ద ఆరే, నేరేడు మొదలైన మొక్కలను నాటేందుకు శ్రీకారం చుట్టారు. క్షేత్ర వలయదారికి ఇరువైపుల 1500 మొక్కలను నాటేందుకు మార్గం సరాళం చేసారు. మొదటగా వారు మొక్కలను నాటే కార్యక్రమంను ప్రారంబించారు. కార్యక్రమం నిర్వఘ్నంగా జరగాలని తొలుత గణపతి పూజ నిర్వహించబడింది. అనంతరం చెట్టును నాటి సంప్రదాయబద్ధంగా వృక్షపూజా కార్యక్రమం జరిపించబడింది. ఈ సందర్బంగా ఈఓ మాట్లడుతూ నాటిన చెట్లను ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని, క్రమం తప్పకుండా నీళ్లు పోస్తుండాలని ఉద్యావన ఆదికారులను ఆదేశించారు. క్షేత్రంలో మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు అనువైన చోట్ల మరిన్ని బిల్వం, కదంబం, ఉసిరి, మేడి, ఉద్యానవనాలల్లో నిమ్మ, మామిడి, కొబ్బరి తదితర చెట్లను నాటాలని తెలిపారు. క్షేత్రపరిదిలోని ఆరుబయలు ప్రదేశాలలో కూడా నిడనిచ్చే చెట్లను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈఈ రామకృష్ణ, ఉద్యానవన విభాగపు విశ్రాంత అసిస్టెంట్ డైరక్టర్ ఈశ్వర్రెడ్డి, ఉద్యానవన ఆధికారి లోకేష్, అర్చకస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## దాతలు దానాలుగా ఇచ్చిన స్థలాలపై

# నంద్యాల్లో రసాభసా

(మొదటి పేజీ తరువాయి) పట్టణంలో పలుచోట్ల భూ అక్రమణలు జరుగుతున్నప్పటికి అధికారులు, రాజకీయ వత్తిళ్ళకు లొంగిపోతున్నారన్న విమర్శలు మూట కట్టుకుంటున్నారు. నూనెపల్లె మున్సిపల్ హైస్కూల్సమీపంలో కూడ ఓ అపార్టుమెంటు కట్టడంలో మున్సిపల్ స్థలం అరు అడుగులు అ క్రమించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్జిఓ కాలనీలో ఓ ఇంటి యజమాని 30 అడుగుల రోడ్డు అక్రమించినప్పటికి పలుమార్లు పత్రికల్లో వచ్చినప్పటికి అధికారుల్లో చలనం లేకపోవడం విశేషం. కౌన్సిల్ సమావేశంలో బాలాజీ కాంప్లెక్స్ కౌన్సిలర్ శ్యాంసుందర్లాల్ మాట్లాడుతూ మా వార్డులో మైనర్కు చెందిన వ్యక్తికి భవన నిర్మాణ అనుమతులు ఇచ్చారని అరోపించిన సంఘటనలున్నాయి. మున్సిపల్కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై ఎసిబి, విజిలెన్స్ దాడులు జరిగాయి. జిల్లా కలెక్టరు అకస్మికంగా కార్యాలయాన్ని తనిఖీచేసినా అధికారుల్లో ఎలాంటి మార్పురాకపోవడం మేధావులు, పట్టణ ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్యలోపం అధికంగా ఉన్నప్పటికి, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు లోపభూఇష్టంగా ఉన్నప్పటికి పైన పటారం, లోన లోటారం అన్నట్లుగా సెంటర్ లైట్లకు విద్యుత్ దీపాలు వెలిగించారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## నాటకరంగం కలకాలం ఉండాలి - టీజీ వెంకటేష్



(మొదటి పేజీ తరువాయి) ఇప్పటి వరకు కర్నూలు నాటకరంగానికి 37 నంది అవార్డులు వచ్చాయన్నారు. ఇతర జిల్లాలతో పోల్చితే కర్నూలు నాటకరంగం చాలా అభివృద్ది చెందిందన్నారు. జిల్లా కలెక్టర్గా డా.సృజన రావడం సంతోషకరమన్నారు. ఆమె తండ్రి బలరామయ్య జిల్లాలో కలెక్టర్గా పనిచేశారని గుర్తు చేశారు. ప్రస్తుత కలెక్టర్ తండ్రికి తగ్గ తనయగా జిల్లాకు సేవలందిస్తుందన్నారు. అనంతరం కలెక్టర్ సృజన మాట్లాడుతూ నాటక రంగ అభివృద్దికి సహకారం అందిస్తానన్నారు. కందుకూరి వీరేశలింగం బాల్యవివాహాలను నిషేధించేందుకు విషేశ కృషి చేశారన్నారు. వితంతు వివాహాలను ప్రోత్సహించడం భవిషత్ తరాలకు ఎంతో మేలు చేసిందన్నారు. ఆయన గురించి గుర్తు చేసుకోవడం సంతోషకరమన్నారు. ఇక నాటక రంగంపై తనకు ప్రత్యేక అవగాహన లేకున్నా నాటక రంగం మనగడకు ఖచ్చితంగా సహకరిస్తానని ఆమె వివరించారు. స్థానిక కళాక్షేత్రంలో జరిగిన నాటకాలలో విజేతలకు ఆమె బహుమతులు అందించారు. శ్రీరామాంజనేయ యుద్దంకు ప్రథమ బహుమతి రాగా ద్వితీయ బహుమతి శ్రీకృష్ణ రాయభారంకు మూడవ బహుమతి సత్యహరిశ్చంద్ర నాటకానికి వచ్చాయి. వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త బీవీ రెడ్డి, ప్రముఖ విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య, పత్తి ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెయింటర్స్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

పత్తికొండ, ఏప్రిల్16, ప్రభాతవార్త: కార్మికశాఖ ద్వారా పెయింటర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటీయుసీ జిల్లా డిప్యూటీ జనరల్ సె క్రటరీ ఎన్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పత్తికొండ షాదీఖానా ఆవరణంలో పెయింటర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను గుర్తించకుండా కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటుచేసి ప్రత్యేకంగా నిధులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికశాఖకు సంబంధించిన నిధులను ఖరు ్చ చేయడంలేదన్నారు. పెయింటర్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసేంతవరకు ఏఐటీయుసీ ఆధ్వర్యంలో అందరిని సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు నెట్టెకంటయ్య, రంగన్న, కారన్న, గురుదాసు, రాజా సాహెబ్, పెయింటర్స్ కార్మిక నాయకులు, పెయింటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

నంద్యాల విద్య, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: అట్టడుగు అణగారిన వర్గాలు దళితులు కార్మికులు, కర్షకుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసి రాజ్యాంగం రచించిన మహావ్యక్తి డా.బీమ్రామ్ అంబేద్కర్ అని ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ ఆశయసాధన కోసం నంద్యాలమండలం చాబోలు గ్రామంలో ప్రతే ్యక కార్యక్రమాన్ని నిర్వహించారు. రైల్వే ఉద్యోగి వెంకటాద్రి దొరస్వామి ఆధ్వర్యంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దండువీరయ ్య మాదిగ, మాలమహానాడు అధ్యక్షులు కడియం సాంబశివుడు, బిసి సంఘం నేతలు వేణుగోపాల్, వెంకటసుబ్బయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు. బిఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే, బాబు జగ్జజీవన్రామ్, కోమరం భీమ్ వంటి గొప్ప వ్యక్తులు దళితుల అభున్నతికి త్యాగాలు చేశారని పేర్కొన్నారు. ఒకప్పుడు దళితులు రోడ్లపై నడిచి వెళ్లాలంటే వెనుకచీపురు కట్టుకొని కాళ్ళకు చెప్పులు లేకుండా అగ్రవర్ణాల అచారకాల నిలయంగా ఉండేవన్నారు. ఈనాడు దళితులు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు స్వేచా జీవిస్తు ఉద్యోగాలు అనుభవిస్తున్నారంటే అందుకు కారణం ఈమహానుభావులే అంటూ పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. సమావేశంలో నాయకులు దళితులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించక పోతే పోరాటలకు సిద్దం కావాలి

ఎమ్మిగనూరు ఏప్రిల్ 16 ప్రభాతవార్త : రాయలసీమలో వాల్మీకులను ఎస్టీలు గా గుర్తించక పోతే పోరాటాలకు సిద్దం కావాలని బీజేపీ, ఓబీసీ జాతీయ కార్యదర్శి పార్థసారథి అన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం దైవందిన్నే గ్రామంలో వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్దరణలో ప్రభుత్వం చేస్తున్న జాప్యంపై మూడు వేల మంది వాల్మీకులతో నీరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమలో వాల్మీకుల మెప్పు పొందడానికి వైసిపి ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లు కేంద్రానికి పంపిమని చెబుతున్నారు. మరోపక్క వైసిపి నాయకులు విశాఖలో వాల్మీకుల రిజర్వేషన్ చెయ్యొద్దని ఓ వైసిపి ఎమ్మెల్యే తో కోర్టులో కేసులు వేయిస్తూ కుట్ర పూరిత రాజకీయ చేయడం తగదన్నారు. ఎన్నికలప్పుడు రాజకీయ పార్టీలు వాల్మీకులను ఎస్టీలలో చేరుస్తామని మాయ మాటలు చెబితే గ్రామలలోకి రానివొద్దని పిలుపునిచ్చారు.

## అగ్ని ప్రమాదాలపై ప్రజలకు మెళకువలు

**కోడుమూరు,ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలో గత మూడు రోజుల పాటు అగ్నిమాపక అధికారులు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం స్థానిక ఎద్దుల నారాయణరెడ్డి షాపింగ్ కాంప్లెక్సులో అగ్నిమాపక అధికారి మహబూబ్ దౌలత్ అగ్ని ప్రమాదాలు సంబవించే సమయంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రతలు గూరించి ప్రయోగాత్మక చర్యలను చేసి చూపట్టారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో స్థానిక శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి మాట్లాడారు. అగ్ని ప్రమాదాలు సాధరణంగా వేసవి కాలంలోనే అధిక శాతం జరుగుతాయని వీటిపై ప్రతి ఒక్కరికీ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అయితే ఈ ప్రమాదాలు సంబవించే సమయంలో సరైన జాగ్రతలు వహించక పోవడం వల్ల ఆస్తి,ప్రాణ నష్టాలకు గురికావాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే అగ్ని ప్రమాదాలపై అగ్ని మాపక కేంద్ర అధికారులు ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు చేపడుతున్న వారోత్సవాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అగ్నిమాపక కేంద్రం అధికారి మహబూబ్ దౌలత్ మాట్లాడుతూ ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై సరైన అవగాహన లేక పోవడంతో అనేక రకాలుగు నష్టపోతున్నారన్నారు. అందుకే ప్రభుత్వం ఇలాంటి వాటిపై ప్రత్యేక చొరవచూపి వాటి వల్ల కలిగే ప్రమాదాలను నివారించేందుకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వేణుగోపాల్,అగ్నిమాపక సిబ్బంది కేశవులు,రఘురాముడు, మల్లికార్జున,అనిల్‌కుమార్,బ్రహ్మేశ్వరరావు, జీపు ఒనర్స్ సంఘం నాయకులు ఎం.రాముడు,పంచాయతీ వార్డు సభ్యులు లింగమూర్తి,హనుమంతు,ఆకుల రవి తది తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్‌ను కలిసిన అజిత్‌రెడ్డి

**అవుకు,ఏప్రిల్16,ప్రభాతవార్త:** జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను అవుకు జనసేన యువనాయకులు అజిత్‌రెడ్డి,జనార్ధన్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు.నాదెండ్ల మనోహర్ కర్నూలుకు విచ్చేసిన సందర్భంగా అజిత్‌రెడ్డి,జనార్ధన్‌లు ఆయనను కలిసి మండల సమస్యల పై చర్చించారు.అలాగే రాజకీయ పరిస్థితులను,అవుకు మండలంలోని సమస్యలను నాదెండ్ల మనోహర్‌కు వారు వివరించారు.అనంతరం త్వరలోనే జిల్లా,గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు నాదెండ్ల మనోహర్ చెప్పినట్లు వారు తెలియజేశారు.పార్టీ కోసం కష్టపడినవారిని పార్టీ ఎప్పుడు వదులుకోదని చెప్పారు.రాష్ట్రంలో త్వరలోనే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.నియోజకవర్గంలో మరియు మండలస్థాయిలో పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని ఆయన చెప్పినట్లు వారు వెల్లడించారు.

## టీడీపీ నాయకులు అవగాహనతో మాట్లాడాలి

## - ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి

**బేతంచెర్ల,ఏప్రిల్16,ప్రభాతవార్త:** పట్టణంలో శేషారెడ్డి చేసిన వైద్య,విద్య,సామాజిక కార్యక్రమాలు నాడు బ్రిటిష్ వారినే మెప్పించాయని అలాంటి వాటి పై అవగాహన లేకుండా టీడీపీ నాయకులు మాట్లాడడం సరైందికాదని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,వైకాపా నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,గూని నాగరాజు,ముర్తుజావలిలు అన్నారు.స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు.డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి శేషారెడ్డి హైస్కూల్‌ను ప్లాట్లు వేసి అమ్ముకునేందుకు సిద్దమయ్యాడని అనడం సరైందికాదన్నారు.శేషారెడ్డి హైస్కూల్‌కు ఒక ట్రస్ట్,కమిటీ ఉందని కరస్పాండెంట్‌గా తాను వ్యవహరిస్తున్ననన్నారు.ప్రభుత్వ పాలసీలో భాగంగా ఎయిడెడ్ పాఠశాలలను గవర్నమెంట్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని దీనిలో భాగంగానే తాత్కాలికంగా శేషారెడ్డి స్కూల్ నిలిపివేయడం జరిగిందన్నారు.అయితే ఇప్పటికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,స్కిల్ డెవలప్‌మెంట్,నర్సింగ్,డ్రోన్ శిక్షణ లాంటి విద్యా వ్యవస్థలు నడుపుకునేందుకు ప్రభుత్వానికి ఉచితంగా శేషారెడ్డి పాఠశాలను కేటాయించడం జరిగిందన్నారు.ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడినట్లు చూస్తే బేతంచెర్లలో పశువైద్యశాల,జనరల్ ఆసుపత్రి,పోలీస్ క్వార్టర్స్,పోలీస్‌స్టేషన్,ఎంపిపి స్కూల్ మెయిన్ పాఠశాలలకు శేషారెడ్డి స్థలాలు దానంగా ఇచ్చినవేనన్నారు.ఇవన్నీ నడుస్తు నిర్వహించబడుతున్నాయని అలాగైతే ఇవి కూడా అమ్ముకుని ఉండాలి కదా అని ఆయన ప్రశ్నించారు.ఇలా అర్థంపర్థంలేని ఆరోపణలు చేయడం సరైందికాదని వ్యక్తిగత విషయాలకు వస్తే బేతంచెర్ల మండల ప్రజలే తరిమికొడతారని నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి అన్నారు.గోర్లగుట్ట దేవాలయ భూముల గురించి సుబ్బారెడ్డి మాట్లాడడం సరైందికాదని బుగ్గన చంద్రారెడ్డి అన్నారు.మంత్రికి ఆ భూములకు ఎటువంటి సంబంధంలేదని బుగ్గన వంశ పూర్వీకులు ఆనాడు ఒకరికి రాసివ్వడం జరిగిందని ఆ దేవాలయానికి కూడా కమిటీ ఉంది భూములకు సంబంధించిన వ్యవహారం కోర్టులో నడుస్తుందని దేవాదాయశాఖ అధికారులు సంబంధిత వ్యక్తి మధ్య ఆ వ్యవహారం కొనసాగుతుంటే దానిని మంత్రికి అంటగట్టడం తగదన్నారు.బుగ్గన వంశస్తులు నాడు 150 ఎకరాలు కలిగినవారు దానధర్మాల కారణంగా నేడు 15 ఎకరాలకు చేరుకోవడం జరిగిందన్నారు.విమర్శించే వ్యక్తులు నాడే ఏ స్థాయిలో ఉండి నేడు ఏ స్థాయికి చేరుకున్నారన్నది అందరికి తెలిసిన విషయమేనన్నారు.ఆరోపణలు చేసే ముందు విషయ అవగాహనతో మాట్లాడాలన్నారు.నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి మాట్లాడుతూ ఎన్నో రకాల ఆరోపణలు ఎదురొ్కంటున్న వ్యక్తులకు బుగ్గనను విమర్శించే అర్హతలేదన్నారు.ఒక్కసారి కూడా ప్రజలచేత ఎన్నుకోబడని నారా లోకేశ్ సుబ్బారెడ్డి లాంటి వాళ్లకు విషయ అవగాహన ఉండదని వారన్నారు.కేవలం చీటీలను చూసి ఆరోపణలు చేయడం తగదన్నారు.ఎప్పుడైనా సరే,ఎక్కడైనా సరే నియోజకవర్గ అభివృద్ధి పై చర్చలకు సిద్ధమా అని సవాల్ విసిరారు.ఇకనైనా ఆరోపణలు చేసేముందు స్థాయికి తగినట్లు మాట్లాడడం నేర్చుకోవాలని హితవు పలికారు.ఈ సమావేశంలో పలువురు నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్



**కల్లూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలంలోని 35వార్డులోని 89సచివాలయంలో, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరయ్యారు. మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదంతో ప్రతి ఇంటికి తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తు పథకాలు మీకు అందుతున్నాయా లేదా అని అడుగుతూ ప్రతికుటుంబంతో జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆశీర్వాదం ఉండాలని ప్రజలను కోరారు. జగన్ పరిపాలనలో వీరు సంతృప్తికరంగా ఉన్నారా లేదా అని ప్రతికుంటుబాన్ని అడుగుతూ ప్రతిపథకం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకొని జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేయాలని కోరుతూ ప్రతిగడపకు జగనే మా భవిష్యత్తు అని స్టిక్కర్ అతికిస్తు ముందుకు సాగారు. ఈకార్యక్రమంలో 35వ వార్డు కార్పొరేటర్ షాపూరి మాధురి, కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు వార్డు ఇంచార్జ్‌లు కేశవ, శివుడు, సంద్యపోగు శివ, వుశేన్‌బాష, వలితో పాటు అధికారులు పాల్గొన్నారు.

## సీనియర్ హాకీ క్రీడాకారుల ఎంపికలు

**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలకు చెందిన సీనియర్ హాకీ క్రీడాకారుల ఎంపిక కార్య క్రమాన్ని ఆదివారం నిర్వహించారు.నంద్యాల పట్టణం ఎస్పీజి మైదానంలో నిర్వహించిన ఎంపిక ప్రక్రియ కార్యక్రమంలో ఏపీ హాకీ అధ్యక్షులు మాణిక్యరాజ్, కర్నూలు జిల్లా కార్యదర్శి సుధీర్. కోశాధికారి వెంకటేశ్వర్లు, నంద్యాల కార్యదర్శి సునీల్ ముత్యం, స్టీఫెన్, దివాకర్, మాణిక్యరాజ్ అధ్వర్యంలో నిర్వహించారు. సెలెక్షన్ కమిటీ సభ్యులుగా వెంకటేశ్వర్లు, దివాకర్, స్టిఫెన్‌లు వ్యవహరించారు. ఈసందర భ్ంగా మాణిక్యరాజ్ మాట్లాడుతూ ఈనెల 21,22, 23 తేదిల్లో ధర్మవరంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఇక్కడ ప్రతిభ చూపిన క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈరాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 30 సంవత్సరాల లోపు వయసు ఉండి 2 పాస్‌పోర్టుసైజు పోటోలు, ఆధార్, పదవతరగతి కలర్ జిరాక్స్ కాఫీలను అందజేయాలని కోరారు.

## ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని

## హామీలు నెరవేర్చిన ఘనత జగన్‌దే..!

**ఆలూరు రూరల్,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** 2019ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడ నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఆలూరు ఎంపిపి జట్టెప్ప గారి రంగమ్మ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కమ్మరిచేడు గ్రామంలో జగనన్నే మా నమ్మకం- జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జరిగింది. గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ బుక్‌లెట్‌లను అందచేస్తూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలూరు ఎంపిపి జట్టెప్ప గారి రంగమ్మ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు వారి ఇంటివద్దకే అందించామన్నారు. సిఎం జగన్ రైతులకు రైతుభరోసా,మహిళలకు వైఎస్సార్ ఆసరా,చేయూత,అమ్మఒడి,విద్యాదీవెన తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. సంక్షేమ ప్రభుత్వాలు స్థాపించిన ఘనత వైఎస్ కుటుంబానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జట్టెప్ప గారి వీరేష్,సచివాలయ కన్వినర్లు,గృహసారథులు,వాలంటరీలు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాత్కాలిక పదోన్నతులు వద్దు....శాశ్వత పదోన్నతులు కల్పించండి

**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** పనిసర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులకు తాత్కాలిక పదోన్నతులు రద్దుచేసి శాశ్వత పదోన్నతులు కల్పించాలని యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యూటిఎఫ్ కార్యాలయంలో యూటిఎఫ్ అధ్యక్షులు పివి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగమణి మాట్లాడారు. పని సర్దుబాటుపేరుతో ఉపాధ్యాయులను సుదూర ప్రాంతాలకు బదిలీచేసి గౌరవ వేతనంగా రూ.2500లు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. దీంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతూ తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జె సుదాకర్ మాట్లాడుతూ జూలై 1 నుంచి 12వ పిఆర్సీ అమలుకావాల్సి ఉందని కానీ ఇంతవరకు 11వ పిఆర్సీ బకాయిలు చెల్లించలేదని కరువు భత్యం, పిఎఫ్‌లకు జమకావాల్సిన 7 విడతలు, నగదు రూపంలో రావాల్సిన మూడు విడతలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇటువంటి పరిస్థితి ఎన్నడు ఏర్పడలేదని ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూ ఏ ఒక్క సమస్యను పరిష్కరించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు సానుకూలంగా స్పందించాలని మొండిగా వ్యవహరిస్తు ఉద్యోగ ఉపాధ్యాయులు ఉద్యమిస్తారని పేర్కొన్నారు. సమావేశంలో ఆఫీస్ బేరర్లు సత్యప్రకాష్, బాబాఫకృద్దీన్, శమీమ్‌భాను, సంధ్యజ్యోతి, బాలస్వామి, రామకృష్ణుడులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో మాదాసి కురువలు సత్తా చాటాలి

**:- రాష్ట్ర మాజీ గౌరవ అధ్యక్షుడు మోహన్ ప్రసాద్**

**ఆలూరు,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో మాదాసి కురువలు సత్తా చాటాలని మాదాసి-మాదారి కురువ రాష్ట్ర మాజీ గౌరవ అధ్యక్షుడు మోహన్ ప్రసాద్,సీనియర్ నాయకుడు కోగిలతోట శేషప్ప,రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగమల్లప్ప,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్మోహన్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని మాదాసి-మాదారి కురువ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వచ్చిన కురువ నాయకుల ఆద్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కారుమంచప్ప పర్యవేక్షణలో నూతన తాలుక కమిటీని ఎన్నుకున్నారు. ఆలూరు తాలుక గౌరవ అధ్యక్షుడిగా జి రంగన్న,తాలుక కన్వినర్ కొడికె రాజు,కోకన్వినర్‌గా నిట్రవట్టి బసవరాజు, తాలుక ప్రధాన కార్యదర్శిగా పెద్దహ్యాట మల్లయ్య,సహాయ కార్యదర్శిగా కురువల్లి రమేష్,కోశాధికారిగా నెరణికి మఠం మహేష్,కార్యవర్గ సభ్యులుగా సంగాల గిరప్ప,తంగరడోన నరేష్,చిప్పగిరి పూజారి శివలింగప్ప,ఆలూరు తాలుక మాదాసి కురువ సంఘం సోషల్ మీడియా కన్వినర్ లింగమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర సంఘం నాయకులు మాట్లాడుతూ కొత్తగా ఎన్నుకోబడిన వారు ఆలూరు నియోజకవర్గంలోని అని్న గ్రామాల్లో కురువ కులస్తులను చైతన్య పరచి రాజకీయంగా,ఆర్థికంగా,విద్యపరంగా ఎదిగే విధంగా చైతన్యం చేయాలని వారు సూచించారు. రాబోయే రోజుల్లో రాజకీయంగా బలపడేవిధంగా కార్యచరణ రూపొందించుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో కురువలు కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కురువ కులస్తులు పాల్గొన్నారు.

## కుప్పగల్ ఎస్‌ఎస్‌ట్యాంకు గండిపడిన

## ప్రాంతాన్ని పరిశీలించిన సిపిఎం నాయకులు

**ఆదోని రూరల్,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కుప్పగల్ గ్రామంలో ఎస్‌ఎస్‌ట్యాంకు గండిపడిన ప్రాంతాన్ని సిపిఎం నాయకులు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె వెంకటేశులు మాట్లాడుతూ 2018లో ఎస్‌ఎస్‌ట్యాంకుకు గండి పడిందని ఆ గండిని ఇప్పటిదాక పూడ్చకుండ ఈ మద్యనే పనులు ప్రారంభించిన అరకొరగా పనులు చేస్తున్నారన్నారు. దీనివలన కేవలం 10అడుగులు మాత్రమే నీరు నిల్వ ఉన్నాయని ఈ నీళ్ల 7గ్రామాలకు ఒక నెలకు కూడా సరిపోయే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె లింగన్న, మండల నాయకులు శేఖర్,రామాంజనేయులు,పాండురంగ,విరుపాక్షి, హనుమంత్‌రెడ్డి,వార్డు సభ్యులు హుసేని,గోవింద్‌రెడ్డి,ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండలోకి ప్రవేశించిన యువగళం పాదయాత్ర

**దేవనకొండ,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఆదివారం దేవనకొండ మండలంలోకి ప్రవేశించింది. దీంతో టిడిపి శ్రేణులు తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు,కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి,ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ,టిడిపి జిల్లా యువ నాయకుడు కోట్ల రాఘవేంద్రరెడ్డిల ఆద్వర్యంలో నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. ఘనస్వాగతం పలికిన వారిలో ఎమ్మెల్సీ బిటి నాయుడు,లక్కసాగరం లక్ష్మిరెడ్డి,రఘుప్రసాద్‌రెడ్డి,టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్,బడిగింజల రంగన్న,ఉచ్చీరప్ప,సర్పంచ్ భాస్కర్,ఎంపిటిసి తిమ్మప్ప,మల్లికార్జునగౌడ్,రామారావు నాయుడు,మల్లయ్య,రామదాసుగౌడ్, రాజశేఖర్‌గౌడ్,సుభాన్,రాజాసాహెబ్,బండ్లయ్య, మస్తాన్,పెద్దయ్యలు వున్నారు.

## మతోన్మాద బిజెపిని సాగనంపుదాం

**ఆదోని రూరల్,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న మోడి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో గద్దె దించి సాగనంపుదామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె వెంకటేశులు,మండల కార్యదర్శి కె లింగన్న,మండల కమిటీ సభ్యులు తిక్కప్ప,హనుమంతరెడ్డిలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దతుంబళం,కుప్పగల్,బల్లేకల్ గ్రామాల్లో రెండోరోజు ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతివ్యక్తి గొంతెత్తి కేంద్రప్రభుత్వ దుర్మార్గాలను నిలదీసి అడగాల్సిన సమయం ఆసన్నమైందని లేకుంటే మనందరి భవిష్యత్తు చీకటి మయం అవుతుందన్నారు. మోడీ,అమిత్ షా నాయకత్వంలో బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్‌లు అన్నదమ్ముల వలె కలిసిమెలసి ఉండాల్సిన ప్రజల మద్య చిచ్చుపెడుతుందన్నారు. మరోవైపు ఆదాని,అంబాని అడుగులకు మడుగులు వత్తుతూ దేశ సంపదను వారికి దోచిపెడుతున్నారన్నారు. ప్రత్యేకహోదా,పోలవరం నిధులు,రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్యాకేజీ ఇలా చెప్పుకుంటూ పోతే మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి పెద్ద ద్రోహం చేసిందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రాంతీయ పార్టీలు,దేశంలో ఉన్న మానవతావాదులు,అభ్యుదయవాదులు మేల్కొని మోడీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణమూర్తి,చిరంజీవి,దానప్ప,భాష,రమేష్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**న్యూగాంధీనగర్,క్రాంతినగర్‌లో :-** పట్టణంలోని పట్టణంలోని న్యూగాంధీ నగర్,క్రాంతినగర్ కాలనీల్లో సిపిఐ,సిపిఎం పట్టణ కార్యదర్శులు సుదర్శన్, లక్ష్మన్నల ఆద్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు,సిపిఎం పట్టణ నాయకులు పిఎస్ గోపాల్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వీరేష్,పట్టణ సహాయ కార్యదర్శి కుమారస్వామి,విజయ్, సిపిఐ నాయకులు వెంకన్న,ప్రకాష్,కల్లుబావి రాజు,హుసేని,బైట భీమేష్,సాబీర్‌భాష,గిరిమల్లప్ప,రమేష్,సిపిఎం నాయకులు రంగనాయుడు తదితరులున్నారు.

## బిజేపి ప్రభుత్వాని గద్దె దింపేందుకు

## ప్రజలు సిద్దం కావాలి

**పాములపాడు,ఏప్రిల్16,ప్రభాతవార్త :** ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి పార్టీని గద్దె దింపేందుకు ప్రజలు సిద్దం కావాలని సిపియంపార్టీ నాయకులు రామేశ్వరరావు పిలుపునిచ్చారు.మండలపరిధిలోని ఇస్కా,ఎర్రగూడూరు,బానుముక్కల,బానకచర్ల, తుమ్మలూరు,జూటూరు గ్రామాల్లో సిపియంపార్టీ నాయకులు ఆదివారం ప్రచారజాతను నిర్వహించారు.సిపియంపార్టీ నాయకులు మాట్లాడుతూ నిత్యవసవస్తువుల ధరలు అకాశాన్ని అంటడంతో సామాన్య ప్రజలు జీవించలేని పరిస్తితి ఏర్పడిందన్నారు.విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని బహిర్గతం చేసి ప్రజల ఖాతాల్లో జమచేస్తామని చెప్పి కేంద్రప్రభుత్వం నేటి వరకు అమలు పరుచలేదన్నారు.పాములపాడుగ్రామంలో మెట్టప్రాంతాల్లో సాగునీరు కల్పించేందుకు ఎత్తిపోతల పథకం ఏర్పటు చేయాలన్నారు.శిధిలావస్థకు చేరుకొన్న కోల్‌ఆనందాపురం గ్రామ బ్రిడ్జిని నూతనంగా నిర్మించేందుకు అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో సిపియం పార్టీ నాయకులు బాలయ్య,ప్రతాప్,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం సరఫరాపై నిఘా ; ఎస్ఐ

**- అక్రమంగా కర్ణాటక మద్యాన్ని సరఫరా చేసిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్**

**కౌతాళం, ఏప్రిల్16, ప్రభాతవార్త ;** అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తే జైలుకు పంపుతామని, మద్యం సరఫరాపై గట్టి నిఘా ఉంచినట్లు ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం కర్ణాటక మద్యం తరలిస్తున్న బదినేహాల్ గ్రామానికి చెందిన కన్నయ్య, రఘులను అదుపులోకి తీసుకుంటుండగా, రఘు పారిపోయాడన్నారు. వారి వద్ద నుంచి 192 ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ కర్ణాటక టెట్రా ప్యాకెట్లను, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యం తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు.

## నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న బెస్త జయసూర్య



**ఆదోని రూరల్,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** యువగళం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్‌తో కలిసి టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆదోని నియోజకవర్గ అధ్యక్షులు బెస్త జయసూర్య పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా బెస్త జయసూర్య మాట్లాడుతూ గతంలో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో ఆదోని ప్రాంతంలో ఉన్న విద్యార్థుల కోసం మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరగా 2018లో జీఓనం.ఎంఎస్ 19ద్వారా డిగ్రీ కళాశాల మంజూరు చేయించారన్నారు. అప్పటి ప్రతిపక్ష నేత జగన్ పాదయాత్ర చేస్తూ ఆదోని ఏరియా ఆసుపత్రి నందు వైకాపా పార్టీని గెలిపిస్తే డిగ్రీ కళాశాల పనులు వేగవంతంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చి ఓట్లను దండుకుని నాలుగేళ్ల కాలయాపన చేశారన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే విద్యార్థులకు న్యాయం చేయాలని ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన నారా లోకేష్‌ను కోరారు. తనకు ఈ అవకాశాన్ని కల్పించిన టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు,ఉమాపతి నాయుడు,భూపాల్‌చౌదరి,సిద్దార్థ్ నాయుడు,మారుతి నాయుడులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం



**ఆస్పరి,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలో నేటి నుంచి ప్రారంభమయ్యే నారా లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దామని టిడిపి నాయకులు కె సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆలూరు టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రమైన ఆస్పరిలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ప్రజలు పడుతున్న ఇబ్బ ందుల గురించి పాదయాత్ర ద్వారా తెలుసుకుంటూ నారా లోకేష్ ముందుకు సాగుతున్నారన్నారు. ఈ సమావేశంలో తెలుగు యువత నాయకులు రాజశేఖర్,ఫోటో వీరేష్,మహేష్, మారేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కందుకూరి వీరేశలింగం జయంతి వేడుకలు

**కొత్తపల్లి,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గ్రంధాలయంలో కందుకూరి వీరేశలింగం పంతులు 175వ జయంతిని పురస్కారించుకొని గ్రంధాలయ కార్యనిర్వహాణాధికారి కౌసల్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతు కందుకూరు వీరేశలింగం పంతులు స్త్రీ విద్యకై ఉద్యమించి బాలికల కొరకు పాఠశాలను ప్రారంభించాడని, అందరికి సమానంగా విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడని, కులవివక్షత నిర్మూలించేందుకు కృషిచేశాడని ఆమె కొనియాడారు. అనంతరం స్తానిక చిన్నారులతో చదువు అంటే నాకు ఇష్టం అనే కార్యక్రమం నిర్వహించారు. పాఠకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగనన్నే మా అండ

**నందికొట్కూరు,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం చేపడుతున్న సంక్షేమ పథకాలు చేపడుతున్నదని సి.యం.జగన్‌మోహాన్‌రెడ్డినే మాకు అండని ప్రజలు నమ్ముతున్నారని 13వ వార్డు కౌన్సిలర్ పి..ప్రశాంతికుమారి, వైకాపా నాయకులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని 13వ వార్డులో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదేశాల మేరకు మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు వివరించి వారి అనుమతితో జగనన్న స్టిక్కర్లను అతికించారు. ఈ సంధర్బంగా నాయకులు మాట్లాడుతు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్న పాయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాలు ఇచ్చిన ఘనత సి.యం.కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ పి.రమేష్, సచివాలయ కన్వీనర్లు చింతా విజ్జి, శ్రీను, గృహాసారధులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సాంఘికశాస్త్ర ఎగ్జిబిషన్

**గడివేముల, ఏప్రిల్16, ప్రభాతవార్త ;** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఆదివారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసులు రిబ్బన్ కటింగ్ చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం దస్తగిరమ్మ ఈ ఎగ్జిబిషన్‌ను విద్యార్థులకు దేశ నాయకుల, రాజకీయ భౌతిక పటాలు, వర్షమాపకం, వర్షపునీటిని నిల్వ చేయడం, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, మట్టి పొరలు, వాతావరణ కాలుష్యం, పేదవాడి ఫ్రిడ్జ్, జాతీయ చిహ్నాలు గురించి పరిపూర్ణంగా అవగాహన కల్పించారు. చిన్నారులు తయారు చేసిన అన్ని రకాల మోడల్స్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగన్న, కళ్యాణ్, హేమేంద్ర, లక్ష్మణకుమార్, ఖాదర్‌బాషా, నూరుల్లా, రెహనా, షేక్‌అహ్మద్, సుబ్బరాయుడు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

## ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె,ఏప్రిల్16,ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లిం సోదరుల కోసం వారి పర్యవేక్షణలో వంటకాలు జరిపించి పట్టణంలో గల 27 మసీదులలో ఉపవాస దీక్షలు విరమించే ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఇఫ్తార్ విందును ఆదివారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక ఫాతేహాలు సమర్పించారు.అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షను విరమించి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎమె ్మల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఈ విధంగా రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకులు అత్తార్ జాహీద్ హుస్సేన్,డాక్టర్ మహమ్మద్ హుస్సేన్,సైకిల్‌షాప్ మహబూబ్ వలి,అబ్దుల్ ఫైజ్,అబ్దుల్ ఖైర్,అబ్దుల్ తాహేద్,అనిల్,అలీ హుస్సేన్,లియాఖత్, ఖానిక్,కుమ్మరి సురేష్,దేవుడు,బండి బ్రహ్మనందరెడ్డి,సూరా కిషోర్,నీలి శ్రీనివాసులు,గౌండా నాగరాజు,సీఐ సుబ్బరాయుడు,నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి,అవుకు ఎస్ఐ జగదీశ్వరరెడ్డి,ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్తు నువ్వే జగనన్న

**బనగానపల్లెరూరల్,ఏప్రిల్16,ప్రభాతవార్త:** బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక అవుకుమెట్ట బిల్డింగ్ అర్బన్ ఏరియాలో ఐదవ సచివాలయ కన్వీనర్లు ఎన్.శివప్రసాద్,పోలూరు వెంకటకృష్ణల అధ్యక్షతన మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని ఆదివారం సాయంకాలం నిర్వహించారు.ఇందులో భాగంగానే కన్వీనర్ల ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఆవిష్కరించారు.అదే విధంగా ఇంటింటికి వెళ్లి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ అలాగే గత ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన అభివృద్ధిని అదే విధంగా ఈ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు.అనంతరం ఐదు ప్రశ్నలతో కూడిన బుక్‌లెట్‌ను అందిస్తూ ప్రతి ఇంటి దగ్గర మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అందిస్తున్న లబ్ది వారు వివరించారు.అలాగే ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను గృహసారథులు,వలంటీర్లు అతికించారు.ఈ సందర్బంగా ఐదవ సచివాలయ కన్వీనర్ శివప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని అదే విధంగా నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ ప్రభుత్వం పేదల పక్షపాతి అని ఇందులో భాగంగానే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాలకు,పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలను నేరుగా వారి ఖాతాల్లో వేయడం జరుగుతుందన్నారు.ఇలాంటి ప్రభుత్వాన్ని రానున్న 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పోలూరు వెంకటసుబ్బయ్య,కె.వెంకట్రామిరెడ్డి,వలంటీర్ దివ్యభారతి,సాగర్,రాఘవేంద్ర,వేణు,గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## జమాఅతే ఇస్లామీ హింద్ 75 వసంతాలు

**నంద్యాల రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** జమాఅతే ఇస్లామీ హింద్ 75 వసంతాల తరాల మహనీయుల కృషి సంస్మరిస్తు స్థానిక చాంద్ బడాలోని జమాఅత్ కార్యాలయంలో కృతజ్ఞాత దినోత్సవం నిర్వహించారు. స్థానిక బాధ్యులు షెక్ అబ్దుల్ సమద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అర్గనైజర్ సిఎం జకరియా సభ్యులు మోమిన్ గౌస్, మస్లీహుర్రహమాన్, అబ్దుల్ ఖాదర్ జిలాని, సలీం, అబ్బాస్ అలీ, జైనుల్లాహ్, అబుబకర్ సిద్దీఖ్ తదితరులు హాజరయి మాట్లాడుతూ జమఅతె ఇస్లామీ హింద్ 1947 ఏప్రిల్ 16న అవిర్బవించిందని నేటి దేశవ్యాప్తంగా వివిధ రూపాల్లో ప్రజలకు వ్యకి ్తగతంగా ధార్మికంగా సంస్కరిస్తు సమాజానికి బాధ్యతాయుతంగా దిశా నిర్ధేశం చేస్తుందనా ్నరు. 75 వసంతాల్లో స్థానిక జమాతే కోసం కృషిచేసి అసువులు బాసిన మహనీయులు ముస్లీ అబ్దుల్, రహీంఖాన్, సయ్యద్ యూసుప్, అబ్దుల్ ఖాదర్, సాలార్ ఖాన్, అబ్దుల్ సత్తార్, హబీబుల్లాహ్, మోహమూద్, అబ్దుల్ రహిమాన్, జలీల్ అహమ్మద్ సైఫుల్లాహ్ సేవలు స్మరించారు. జకరియా జమాత్ చరిత్ర నిబంధనావళి వెలుగులో జమాత్‌కు పునరంకితం కావాలని కోరారు. సభ్యులు జమాత్‌తో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకొని జమాత్ సేవలో నిరంతరం కృషిచేస్తామని తెలిపారు. అనంతరం 75 వసంతాలు నిండిన సీనియర్ సభ్యులు మస్లిహుర్రహమాన్, మోమిన్ గౌస్, అబ్దుల్‌ఖాదర్, జీలాని మెమోంటో శాలువలతో సమద్, జకరియా సత్కరించారు.

## ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను తిరస్కరించండి

**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రాబోయే ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. మోదీ హఠావో, దేశ్‌కీ బచావో కార్యక్రమంలో భాగంగా సిపిఐ మండల సమితి అధ్వర్యంలో రైతునగరంలో ప్రజా అందోళన ప్రచారం కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలకు కరపత్రాలను పంపిణి చేస్తు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈసందర భ్ంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫకృద్దిన్, మండల కార్యదర్శి ఎ సుబ్బరాయుడు మాట్లాడుతూ ఇంధన ధరలు పెంచి ప్రజల నడ్డివిరుస్తూ రూ.500లు ఉన్న సిలిండర్ ధర నేడు 1300లకు చేరిందని లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా దగా చేసిన బిజెపిని గద్దె దించాలని దానికి మద్దతు పలుకుతున్న వైకాపాను కూడ ఎన్నికల్లో బుద్ది చెప్పాలని పిలుపునిచా ్చరు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు బాష, వెంకట్‌రెడ్డి, మాబాష, యేసేపు, రసూల్, కరిముల్లా, అహమ్మద్ ఉశేన్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన వ్యక్తి ఎన్‌టిఆర్

**దేవనకొండ,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ కెఈ ప్రభాకర్‌లు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన దేవనకొండలో పంచాయతీ కార్యాలయం సమీపంలో మండల టిడిపి నాయకుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్‌టి రామారావు తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. ప్రజా సమస్యలు తెలుసు కోవడానికి దేవనకొండ మండలంలో సోమ,మంగళవారాల్లో పర్యటిస్తున్న నారాలోకేష్ యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్,టిడిపి నాయకులు ఉచ్చీరప్ప,బడిగింజల రంగన్న,రామారావు నాయుడు, సుభాన్,సర్పంచ్‌లు భాస్కర్,మహేశ్వర్‌రెడ్డి,చిన్న రామప్ప,తిమ్మప్ప,మల్లయ్య,మల్లికార్జున గౌడ్,ఆకుల వీరేష్,వెంకటస్వామిగౌడ్,పురుషోత్తం గౌడ్,రాజశేఖర్‌గౌడ్,రాజాసాబ్,శిల్పి మల్లేష్,బండ్లయ్య,భూసాల లక్ష్మన్నరామాంజనేయులు,శివన్న,ఈశ్వరప్ప, నాగేష్,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మనకు మన చంటి బిడ్డలకు జగనన్నే భవిషత్తు : చల్లా శ్రీలక్ష్మి




**కోవెలకుంట్ల ,ఏప్రిల్ 16,ప్రభాతవార్త ్ణాఇ** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మన భవిషత్తు కార్యక్రమంలో అవుకు జెడ్పిటిసి సభ్యులు చల్లా శ్రీలక్ష్మి సుడిగాలి పర్యటన చేస్తున్నారు.ఉదయం రాత్రి అనే తేడా లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు మండలంలోని అన్ని గ్రామాల్లో జగనన్న మన భవిషత్తు కార్యక్రమము చేపట్టుతున్నారు. అవుకు మండలంలోని స్వర్గీయ చల్లా రామకృష్ణారెడ్డి, అయన తనయుడు చల్లా భగీరథ్‌రెడ్డి మృతి అనంతరము అక్కడ చల్లా శకము ముగిసిందని అందరూ అనుకుంటున్న తరుణంలో మామ వారసత్వమును అందుకు పుచ్చుకుని వారి అడుగు జాడల్లో ప్రజలతో మమేకము అవుతున్నారు. ముఖ్యంగా చల్లా రామకృష్ణారెడ్డి మరణము తర్వాత అవుకు మండలంలోని వైసిపికి గడ్డుకాలమే అనుకున్నారు.అయితే చల్లా తర్వాత చల్లా భగీరథ్‌రెడ్డికి వైసిపి అదిష్టానము తిరిగి తండ్రి పదవిని కట్టమెట్టింది.దీనితో అయన రెట్టింపు ఉత్సాహముతో అవుకు మండలంలోనే కాకుండా గతంలోని పాత నియోజకవర్గంలోని తన కార్యకర్తల్కఉ అండగా నిలిచి తండ్రి స్థానమును బూద్చారు. అయితే అనతి కాలంలోనే అయనను విధి తండ్రి చెంతకు చేర్చింది.ఇలాంటి తరుణంలో ఇక చల్లా వంశస్తుల శకము ముగిసిందని అందరూ ఊహించారు. అయితే ప్రజల అండదండలతో మామ వారసత్వమును భర్త పొరుషాని ్న నిలబెట్టడానికి కార్యకర్తలకు అండగా నేనున్నాంటు చల్లా వంశము వీర వనితలా చల్లా శ్రీలక్ష్మి ముందుకు వచ్చారు. అ వంశాన్ని నమ్ముకున్నా వారిని కాపాడుకుంటు ఎక్కడ ఏ కార్యక్రమము జరిగిన కార్యకర్తలకు భరోసా ఇస్తూ వీర వనితగా ముందుకు సాగుతున్నారు. కుటుంబములో ఎన్నో వడుదుడుకులు ఉన్నా వాటిని ఎదుర్కోంటు మొక్కబోని అత్మవిశ్వాసముతో నేనున్నాంటు కార్యకర్తలకు భరోసా ఇస్తున్నారు. ఇంటి పోరుకు జయిస్తు మగరాయుడులాగా ముందుకు వస్తు వైసిపి పార్టి బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఓకానోక సమయంలో భర్త స్థానమును అదిష్టానము అమెతో పూర్తి చేస్తుందని అందరూ ఊహించారు. అయితే అనుకోని పరిమానాల దృశ్యము అది చేజారింది.అయిన అత్మవిశ్వాసముతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యమంత్రి తగిన సమయంలో చల్లా కుటుంబానికి న్యాయం చేస్తారనే అత్మవిశ్వాసముతో పార్టిని మండలంలోని బ్రతికిస్తున్నారు. చల్లా కుటుంబానికి నమ్ముకున్న కార్యకర్త ఎక్కడ ఏ మండలంలోని ఉన్న వారికి అండగా నలిస్తు నాకు మీరు మీకు నేనున్నాంటు వీరవనితగా ముందుకు వస్తున్నారు.జెడ్పిటిసిగా మండలంలోని ఎక్కడ ఏ కార్యక్రమంలోజరిగిన అలాగే పార్టి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నాంటున్నారు. కొన్ని సమయాల్లో తన సంతానము ప్రజలకు పరిచయము చేస్తునే అడుగులు వేస్తున్నారు ఇటీవల వైసిపి ప్రభుత్వం జగనన్ననే మన భవిషత్తు కార్యక్రమము చేపట్టడముతో అకార్యక్రమమును చల్లా శ్రీలక్ష్మి చాలా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తు మనకు మన చంటి బిడ్డలకు జగనన్నే భవిషత్తు అంటు ముందుకు సాగుతున్నారు. కుటుంబ పెద్ద దిక్కులను కోల్పోయిన కూడా ప్రజలే తన కుటుంబమంటు ప్రజల బిడ్డలే తన బిడ్డలంటు తననూ మీ బిడ్డలాగా అదిరించాలని జగనన్నే మన భవిషత్తు కార్యక్రమానికి ముందుకు నడిపిస్తున్నారు. అమె ఎక్కడ ఏ గ్రామానికి ,ఏ వీదికి వెల్లిన అక్కడ స్త్రీ, పురుష బేదము లేకుండా మామ చల్లా రామకృష్టారెడ్డి లాగనే అమెను అదరించడము కనిపిస్తుంది. ముఖ్యంగా చల్లా కుటుంబము స్త్రీలకు ఇలా అదరణ లబిస్తుందా? అంటే శ్రీలక్ష్మిని చూస్తే నిజమని అనిపిస్తుంది..అందుకే అమెకు శుభ ం జరగాలని మనందరము కూడా అశిద్దాం.

# పేర్లు లేకుండా వినియోగదారులకు కంప్యూటర్ బిల్లుల మాయాజాలం




**నందికొట్కూరు,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** రోజుకు లక్షల్లో వ్యాపారం చేస్తున్న నిత్యావసర దుకాణాల యజమానులు వినియోగదారునికి పేర్లతో కూడిన బిల్లు ఇవ్వకుండా కంప్యూటర్ బిల్లు అంటు రేట్లు కొట్టి ఇస్తుండడంతో అయోమయానికి గురి అవుతు దుకాణదారుడు ఎంత చెబితే అంత చేతిలో పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. పట్టణంలో దాదాపు 90శాతం దుకాణాలలో ఇదే కొనసాగుతున్నది. వినియోగదారుడు తాను ఇంటి నుండి తమకు కావలసిన నిత్యావసర వస్తువులు రాసుకొని వచ్చి వేలల్లో సరుకులు కొన్న దుకాణం యజమాని కంప్యూటర్ అంటు టక్కున బటన్ బటన్లు నొక్కి బిల్లు ఇస్తున్నారు. అయితే కొన్న వ్యక్తికి ఏ వస్తువు ఎంత ధర అన్నది తెలియక డబ్బుల చెల్లించి వస్తువులు కొంటున్నాడు. టెక్నాలజి యుగంలో తాను తినే తిండి వస్తువులు, వాడే వస్తువుల ధరలు కూడ తెలియడం లేదని దుకాణాల వద్ద వినియోగదారులు చర్చించుకుంటున్నారు. పేర్లతో కూడిన బిల్లు మాకు ఇస్తే వస్తువుల ధరలు మాకు తెలిస్తాయి అలా బిల్లు ఇవ్వండి అంటే వ్యాపారస్తులు అంత సమయం మాకు లేదు మరో దుకాణానికి వెళ్ళండి అంట విసుగుచెందుతున్నారని, అందరు ఒకటి అయ్యారని వినియోగదారులు వాపోతున్నారు. ప్రభుత్వ నిభంధనల ప్రకారం ప్రతి దుకాణంలో ధరల పట్టిక ఏర్పాటు చేయాలి, తప్పని సరిగా దుకాణం పేరుతో కూడిన బిల్లు ఇవ్వాలి అదేది లేకుండా రోజుకు లక్షల్లో వ్యాపారం చేస్తు జీరో బిజినెస్ టైపులో బిల్లులు పేర్లు లేని లావాదేవీలు జరుపుతున్న సంభంధిత అధికారులు నామమాత్రపు తనిఖీలు చేస్తు తమ చేతి వాటం చూపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తుకాలలో జరుగుతున్న మోసాలతో వినియోగదారుడు తీవ్రంగా నష్టపోతున్నాడు. 50 కె.జీలు అంటు బియ్యం బస్తా, కంది పప్పు బస్తాలు, ఇతర వస్తువులు అమ్ముతున్న అవి కేవలం 48 కేజీలే ఉన్న సంభంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో వినియోగదారుడు తీవ్రంగా నష్టపోతున్నాడు. వినియోగదారుడు కంప్యూటర్ బిల్లును వ్యతిరేకించడంలేదు. అందుకు తగ్గట్లు వస్తువుల ధరలతో పాటు వాటి ప్రక్కన పేర్లు ఇస్తే ధరలు తగ్గాయా లేక పెరిగాయా అన్నది తెలుస్తుందని, వ్యాపారస్తులకు మాత్రమే ధరలు తెలుస్తాయని, కాని ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైన వుందని పలువురు వినియోగదారులు అంటున్నారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని పునరుద్దణ చేసి ఆవిష్కరించడం మహాభాగ్యం



**బనగానపల్లె,ఏప్రిల్16,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ నందు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని పునరుద్దరణచేసి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు.ముందుగా ఆర వ్యైశ్య భవనం నుంచి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ఆర్యవైశ్యులు పట్టణ ప్రజలతో రా ్యలీ నిర్వహించారు.అనంతరం పట్టణ ఆర్యవైశ్యులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి శాలువ కప్పి పూలమాలతో సత్కరించి మెమొంటోను అందజేశారు.కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు 57రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి అయిన మహా పురుషుడు పొట్టి శ్రీరాములు ఫలితంగానే ఆంధ్రులకు ఆంధ్ర భాష మాట్లాడే సొంత రాష్ట్రం భారతదేశంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా ఆయన త్యాగఫలితమే ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవం నేడు నిలబడడం జరిగిందని మనకు ప్రత్యేక రాష్ట్రంగా గుర్తింపు దక్కిందన్నారు.అలాంటి అమరజీవి మహనీయుని విగ్రహ ఆవిష్కరణ తన చేతుల మీదుగా జరుపుకోవడం తన భాగ్యమని ఆయన తెలిపారు.పాత పొట్టి శ్రీరాములు విగ్రహం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థానంలో మరో నూతన విగ్రహ ఆవిష్కరణ చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.వర్తకులకు ఇక్కడ తన సహాయ సహకారాలు సంపూర్ణంగా ఉన్నాయన్నారు.అంతేకాకుండా ఆర్యవైశ్యుల స్మశానవాటికలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అయితే ఇంకా రూ.10లక్షలతో అభివృద్ధి చేయాలని వారు కోరడం జరిగిందని త్వరలోనే రూ.10లక్షల నిధులు వెచ్చించి ఆర్యవైశ్యుల స్మశానవాటికను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు.బనగానపల్లె పట్టణంలో ఆర్యవైశ్యులందరూ కలిసిమెలసి వ్యాపారాలు చేసుకోవాలని ఆర్యవైశ్యులకు,వ్యాపారస్తులకు తెలిపారు.అదే విధంగా ఆర్యవైశ్యులందరూ ఐక్యంగా ఉండి రాజకీయాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి,అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి,సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ,బనగానపల్లె మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెనమ్మ,వైసీపీ నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్,అబ్దుల్ ఫైజ్,సైకిల్‌షాప్ మహబూబ్ వలి,పట్టణ ఆర్యవైశ్యులు పశువుల సుబ్బ సత్యనారాయణ,నూకల వెంకటసుబ్బయ్య,నూకల విజయ్‌కుమార్,నల్లగట్ల వెంకటేశ్వర్లు,దమ్మాల వెంకటసుబ్బయ్య,బనగానపల్లె మండి మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బ సత్యనారాయణ,కేతేపల్లి శివచం ద్రయ్య, శివరాజ్,బచ్చు మధుసూదన్,భరతుడు,ఆర్యవైశ్య మహిళా నాయకురాలు బండారు లలితతోపాటు బనగానపల్లె పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# మట్కా సొమ్ము,30లీటర్ల నాటుసారా స్వాదీనము



**కోవెలకుంట్ల ,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** పట్టణములో బారీగా మట్కా ,మరియు నాటు సారాయి నీ స్వాదీనము చేసుకున్నట్లు యస్ఐ వెంకటరెడ్డి ,మౌలాలి చెప్పారు. వారు చెప్పిన వివరాల మేరకు కోవెలకుంట్ల పట్టణంలోని బసిరెడ్డి బావి వీదిలో మట్కా .నాటుసారాయి విక్రేతలైన వెంకటరమణ, పెద్దయ్యను అరెస్టు చేసి వారి వద్ద నుండి బారీగా మట్కా నగదు రూ 2.5లక్షలు నగదు, మరియు 30లీటర్ల నాటు సారాయిని స్వాదీనము చేసుకున్నట్లు చెప్పారు.వీరు స్థానిక ముదిగేడు రస్తా వద్ద నాటు సారాయితో పాటు మట్కా చీటు వ్రాస్తుండగా మాటు వేసి పట్టుకున్నట్లు చెప్పారు. అలాగే మరొక వ్యక్తి తాడిపత్రికి చెందిన చాంద్: బాషా అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని చెప్పారు. అరెస్టు చేసిన వెంకటరమణ, పెద్దయ్యఅను మెజిస్టేట్ ముందు హాజరు పరచగా వీరికి రిమాండు విదించారని చెప్పారు.

# వివాదాస్పద స్థలం మున్సిపాలిటికి సంబంధించిందే



**నంద్యాల, ఏప్రిల్ 16, ప్రభాతవార్తః** రైతు బజారు వెనుకవున్న స్థలంపై గత రెండు రోజులుగా పట్టణంలో పలు రకాలుగా చర్చించుకోవడం ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొనడంతో దీనికి ఒక ముగింపు పలకాలని మున్సిపల్ అధికారు నిర్ణయం తీసుకున్నారని మున్సిపల్ అసిస్టెంటు కమిషనరు వెంకటదాసు పేర్కొన్నారు ఆదివారం కార్యాలయంలో విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. రైతు బజారు వెనుకవున్న స్థలం మున్సిపాలిటికి సంబంధించేదే అని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రహరీగోడ కదుతున్నామని ఆ విషయంపై వివరణ ఇచా ్చరు.కోర్టు డైరెక్షన్ ప్రకారం జిఓఎమ్ఎస్ నం.72 మేరకు ఆ స్థలం మున్సిపాలిటికి సంబంధించిందే అన్నారు. టౌన్ ప్లానింగ్ 18/77 ప్రకారం అందులో 1.94 ఎకరాలు వుందని ఇప్పుడు వివాదాస్పందంగా ఉన్న 40 సెంట్ల స్థలం మున్సిపాలిటికి సంబంధించిది అని ఆ ఖాళీస్థలంలో అసాంఘీక కార్యక్రమాలు జరగకుండే ఉండేందుకు ప్రహరీగోడ నిర్మిసు ్తన్నామన్నారు. ఈస్థలం వివాదం కావడానికి పూర్వపు గిఫ్ట్‌గా డిడ్‌గా ఇచ్చిన కాగితాలు ఉన్నాయా అని విలేఖరులు ప్రశ్నించారు. దీనికి అసిస్టెంటు మున్సిపల్ కమిషనరు మాట్లాడుతూ అన్ని వివరాలు సోమవారం ఇంజనీరింగ్ సెక్షన్‌లో సంబంధిత కాగితాలు ఇస్తామని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈస్థలంలో మీని పార్కు గానీ, వాకింగ్ ట్రాక్ , పిల్లలు అడుకునే స్థలంగా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఈశ్వర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# "రంజాన్ .. పవిత్ర రాత్రులు ప్రారంభం .. "



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** రంజాన్ మాసం .. ముస్లింలకు అతిపవిత్రమైన మాసం. ఇందులో చివరి పదిరోజులు వారికి అత్యంత ప్రాధాన్యత, పవిత్రమైనవి. కాగా శుక్రవారం నుండే ఈ పవిత్ర రాత్రులు ప్రారంభయ్యాయి. దీంతో మసీదులన్నీ ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలతో కిటకిట లాడుతున్నాయి. రంగు రంగుల విద్యుద్దీపాలంకరణలు, ప్రత్యేక ముస్తాబుతో ప్రార్థనా మందిరాలు కళకళ మంటూ వెలిగిపోతున్నాయి. ఈ మాసం యొక్క పవిత్రతను ఒక్కసారి పరిశీలిస్తే .. రంజాన్ మాసాన్ని ప్రవక్త మూడు భాగాలుగా విభజించాడు. అందులో మొదటి పదిరోజులు కారుణ్యం కోసం కాగా తర్వాతి పదిరోజులు విమోచనం కోసం, చివరి పది రోజులు నరకాగ్ని నుంచి విముక్తి పొందెందుకు అల్లాహ్‌ను వేడుకోవడం. అయితే ఇప్పటికే రంజాన్ మాసంలోని 20రోజులు పూర్తయ్యాయి. చివరి పదిరోజులు ఇప్పుడు ప్రారంభమయ్యాయి. రంజాన్ మాసంలో అత్యంత పవిత్రమైన రోజులు ఇవేనని ఖురాన్ బోధిస్తోంది. ఈ పది రోజుల్లో వచ్చే బేసి రాత్రుల్లోనే దివ్య ఖురాన్ అవతరణ జరిగిందని ముస్లింల ప్రగాఢ విశ్వాసం. అందుకనే ముస్లింసోదరులు ఈబేసి రాత్రుల్లో జాగారణ చేస్తూ మసీదుల్లోనే గడపడానికి ఏక్కువగా ప్రాధాన్యతనిస్తారు. దీన్నే వారి భాషలో ఏతేకాఫ్ అని అంటారు. సంవత్సరంలోని రాత్రిలన్నింటిలోకెల్లా అత్యుత్తమ రాత్రి అయిన 'షబేఖదర్' రంజాన్‌మాసం చివరి పది రాత్రుల్లోనే వస్తుందని మతపెద్దలు ముస్లింసోదరులకు బోధిస్తున్నారు. ఈ రాత్రి వేయి నెలల కంటే శ్రేష్టమైన రాత్రిగా ఖురాన్ పెర్కొంటోంది. ఏ వ్యక్తి అయితే ఈరాత్రి సృష్టికర్త అల్లాహ్ అరాధనలో గడుపుతారో అతనికి వేయ్యి నెలలకంటే ఎక్కువ కాలం దైవారాధనలో గడిపిన సమాన పుణ్యం లభిస్తుంది. రంజాన్‌మాసంలో పలానా రాత్రే షబేఖదర్ రాత్రి వస్తుందనే స్పష్టత లేదు. ఈ మాసంలోని చివరి పదిరోజుల్లో వుండే ఐదు పవిత్రమైన రాత్రుల్లో షబేఖదర్ ఖచ్చితంగా వుంటుంది. ఈమాసంలోని 21రోజు, 23, 25, 27, 29వ రోజుల్లో వచ్చే రాత్రులనే తాఖ్ రాత్(పవిత్రమైన రాత్రి) అంటారు. రంజాన్ మాసపు అఖరి పది రాత్రుల్లోని బేసి రాత్రుల్లో షబేఖదర్‌ను అన్వేషించాలని మహమ్మద్ ప్రవక్త పెర్కొన్నట్లు ఉల్లే ఖనాలు చెబుతున్నాయి. అందుకే ఈ ఐదు రాత్రుల్లో అత్యంత భక్తి శ్రద్దలతో ధైవారాధనలో గడపడానికి ముస్లింలు ఏర్పాట్లు చేసుకున్నారు. అల్లా అరాధనలో నిమగ్నమై తమ పాపాలను మన్నించాలని, రంజాన్ మాసపు శుభాలను తమపై కురిపించాలని వారు వేడుకుంటున్నారు. అల్లాహ్ వారి ప్రార్థనలను తప్పకుండా స్వీకరించాలని ముస్లింసోదరులందరికీ సకల శుభాలు కలగాలని అశిద్దాం ...

# ప్రజలు నారా లోకేష్‌ను.. జోకర్ లోకేష్..అని నవ్వుకుంటున్నారు..!

**- పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ**



**పత్తికొండ,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలు నారా లోకేష్‌ను జోకర్ లోకేష్ అని నవ్వుకుంటున్నారని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ అవగాహనరాహిత్యంతో మాట్లాడడం సిగ్గుచేటన్నారు. లోకేష్ నువ్వు మూర్ఖుడు అని ప్రజలు నవ్వుకుంటున్నారు. ఒక మహిళ ఎమ్మెల్యేను ఏమి పీకింది అని మాట్లాడడం నీ విచక్షణ ఏమిటనేది ప్రజలు గమనిస్తున్నారన్నారు. మీ నాన్న చంద్రబాబు 14ఏళ్లు సిఎంగా ఉండి 8సార్లు ఎమ్మెల్యేగా గెలిచి కుప్పం నియోజకవర్గంలో ఎందుకు ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. అలాగే పత్తికొండ నియోజకవర్గంలో ఎందుకు పరిశ్రమలు ఏర్పాటు చేయలేదు,ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. పత్తికొండని బంగారు కొండని చేస్తానని చెప్పి చెన్నంపల్లి కోటలో గుప్తనిధులు తవ్వకాలు తప్ప మీరు చేసిందేమీ లేదన్నారు. రెవెన్యూ మంత్రిగా ఉండి పత్తికొండని రెవెన్యూ డివిజన్ చేస్తామని ఒకసారి..లేదు డోన్‌ని రెవెన్యూ డివిజన్ చేస్తామని మరోసారి..చెప్పి మోసం చేయలేదా..అన్నారు. మా ప్రభుత్వం వచ్చిన మూడేళ్ల వ్యవధిలోనే పత్తికొండను రెవెన్యూ డివిజన్,పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు చేసిందన్నారు. అలాగే కోట్లాది నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. ఎవరో అందించిన స్క్రిప్ట్‌ని చదువుతూ మూర్ఖుడిలా ప్రవర్తించడం మానుకోవాలని,వాస్తవాలను తెలుసుకుని మాట్లాడితే మీకే గౌరవం పెరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సమావేశంలో అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు,జిల్లా నాయకులు,మండల నాయకులు,సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమం

**నంద్యాల, ఏప్రిల్ 16, ప్రభాతవార్తః** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్ నందు స్పందన కార్య క్రమం ఉంటుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. అధికారులు ఉదయం 9.30 స్పందన కార్య క్రమానికి హాజరుకావాలని అదేశించారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గస్థాయిలో యదాతదంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాలని అదేశించారు. దరఖాస్తులను స్వీకరించిన వాటిని ప్రణాళిక బద్దంగా ఆర్జీదారులకు రసీదులు ఇవ్వాలని అదేశించారు.

# వైభవంగా తిమ్మగురుడు స్వామి రథోత్సవ స్వామి వేడుకలు



**గూడూరు,ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలో వెలసిన శ్రీ తిమ్మగురుడు స్వామి జాతర రథోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా సాగాయి. ఈ రథోత్సవ వేడుకలకు కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు గావించారు.ఈ ఉత్సవాల సందర్భంగా కోడుమూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జ్,కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఉదయం స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలను తేరు ముందర వైకాపా నాయకులతో కలిసి ఎంతో సంతోషంగా కేకును కట్ చేశారు. సాయంత్రం జరిగిన రథోత్సవ వేడుకల్లో దేవదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ వేడుకలను తిలకించేందుకు ఆయా గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు.ఈ కార ్యక్రమంలో గూడూరు నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైఎస్ చైర్మన్లు అస్లాం,లక్ష్మన్న,వైకాపా నాయకులు ఎల్.వెంకటేశ్వర్లు,ఆబేలు,పత్తిరంగడు, దండుశ్రీను,మూలగేరి రంగడు,సత్యాలు,కౌన్సిలర్లు ఖలీల్,మద్దిలేటి,దస్తగిరి, కుమార్, విజయుడు,హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాజ్యోతిరావ్ విగ్రహన్ని ఆవిష్కరించిన రాజ్యాసభసభ్యులుఆర్ కృష్ణయ్య



**పాములపాడు,ఏప్రిల్16,ప్రభాతవార్త :** బిసిల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని రాజ్యసభసభ్యులు,బిసిసంఘం నాయకులు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రమైన పాములపాడులో భారతప్రథమ సామాజికతత్వవేత్త,సంఘసేవకుడు అయిన మహాత్మాజ్యోతి రావుపూలే విగ్రహన్ని రాజ్యసభసభ్యులు ఆర్ కృష్ణయ్య,బిసి సంఘం నాయకులు ఆవిష్కరించారు. రాజ్యసభసభ్యులు ఆర్ కృష్ణయ్యమాట్లాడుతూ సమాజంలో అగ్రవర్ణాల ఆదిపత్యాన్ని వ్యతిరేకిస్తూ దిగువ కులాల ప్రజలకు సమాన హక్కుల కల్పించేందుకు మహాత్మాజ్యోతిరావ్‌పూలే అహర్నిశలు కృషిచేశారని కొనియదారు.స్త్రీలు అభివృద్ధి చెందితే దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్న ఉద్దేశ్యంతో మహాత్మాజ్యోతిరావ్‌పూలే, ఆయన సతిమణి సావిత్రిబాయి పూలేలు సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు, దీనబంధు వారపత్రికల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారన్నారు. మహాత్మాజ్యోతిరావ్‌పూలే ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషి చేస్తూ నవసమాజనిర్మాణానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.మహాత్మాజ్యోతిరావ్ పూలే విగ్రహ దాత జాతీయ బిసి సంఘం నాయకులు నక్కమిట్ట శ్రీనివాసులు, మహాత్మాజ్యోతిరావ్ విగ్రహ ఏర్పాటు కమిటి అధ్యక్షులు ఆర్‌యస్ఆర్ గోపాల్,సభ్యులు చేసిన సేవలను రాజ్యసభ్యులు ఆర్ కృష్ణయ్య కొనియాడారు.కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటి కలెక్టర్ నాగమ్మ,సర్పంచ్ భాగ్యమ్మ, ఆత్మకూరు పట్టణ వైద్యులు నాగన్న,బిసి సంఘం నాయకులు కురుమూర్తి,వేంపెంట రాంబాబు,బత్తుల సంజీవరాయుడు,గట్టు శంకరగౌడు,రాయపాటి మురళీమోహన్,కాంచన వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ప్రవేశపరీక్షలు

**పత్తికొండ,ఏప్రిల్16,ప్రభాతవార్త:** పత్తికొండ నంబర్-2 హాస్టల్ ఆవరణంలో విద్యార్థులకు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రవేశ పరీక్ష ఆదివారం నిర్వహించారు.ఈ పరీక్షకు 59మందికిగాను 50 మంది హాజరుకాగా 9 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.ఈ పరీక్ష కేంద్రానికి డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ నరసమ్మ,చీఫ్ దూదేకొండ రమేష్ పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు పరీక్ష నిర్వహించారు.పరీక్ష కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్‌ను విధించారు.

# రోడ్డు ప్రమాదంలో ఆలూరు మాజీ ఎమ్మెల్యే నీరజారెడ్డి మృతి

**ఆలూరు,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** ఆలూరు మాజీ ఎమ్మెల్యే నీరజారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వివరాల్లోకి వెళితే 2009లో ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంది ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎనలేని కృషి చేశారు. ఆదివారం హైదరాబాద్ నుండి కర్నూలుకు వస్తున్న సందర్భంగా గద్వాల్ జిల్లా బీచుపల్లి వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారు టైరు పేలి అదుపుతప్పి పల్టీలు కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన కర్నూలు చక్ర ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందారు. ప్రస్తుతం బిజెపి పార్టీలో కొనసాగుతున్నారు. ఈ ప్రమాదంలో కారుడ్రైవర్ పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. ఆమె మృతికి ఆలూరు నియోజకవర్గం నుండి నాయకులు,కార్యకర్తలు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# భూ కబ్జాలు చేయడం ఎమ్మెల్యే నైజం కాదు



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్లు పాంషావలి, గంగిశెట్టి శ్రీధర్

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 16, ప్రభాతవార్తః** నంద్యాల్లో భూ కబ్జాలు ఎమ్మెల్యే నైజం కాదని మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, పాంషావలిలు అన్నారు. ఆదివారం ఎమ్యెల్యే స్వగృహంలో విలేఖరులసమావేశంలో వెల్లడించారు. కేవలం తెదేపా నాయకులు ఎమ్మెల్యేపై బురద జల్లె పనిలో ఉన్నారని విష రాజకీయాలు వారి అలవాటు అన్నారు. వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించడం తగదన్నారు. మున్సిపాలిటి పరిధిలో ఉన్న అన్యాక్రాంతం అవుతున్న స్థలాలను పరిరక్షించే బాధ్యత మాకుందని చెప్పారు. అనవసరమైన రాజకీయాలు చేస్తు రాద్దాంతం సృష్టిస్తున్నారని అన్నారు. సహేతకంగా లేని అంశాలపై చర్చలు తగవని హితువు పలికారు. సంజీవనగర్ రైతుబజార్ వెనుకున్న స్థలం అనాడు దాతలు ఇచా ్చరని అందుకు సంబంధించిన డాక్యుమెంట్లు వున్నాయన్నారు. ఈస్థలంలో విద్యారు ్థల క్రీడలకు, స్థానిక ప్రజలకు, పట్టణ ప్రజలకు వాకింగ్‌ట్రాక్, చిన్న చిన్న సమావేశాలు నిర్వహించుకునేందుకు ఉపయోగించుకునే హైకోర్టు ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నాయని తెలిపారు. అయితే ఈస్థలంలో కొందరు వ్యక్తులు అసాంఘీక కార్యకలాపాలకు వినియోగించుకుంటూ స్థలాన్ని అన్యాక్రాంతం చేయడానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. మున్సిపాలిటికి చెందిన స్థలాన్ని సంరక్షించేందుకు కౌన్సిల్‌లో తీర్మానించిన ప్రకారం ఆ స్థలంలో ప్రహరీగోడ కట్టిస్తున్నామన్నారు. ఈవిషయంపై కొందరు తెదేపా నాయకులు రాజకీయాలు చేస్తు ఎమ్మెల్యేపై అనవసర వ్యాఖ్యాలుచేయడం తగదన్నారు. వార్డు కౌన్సిలర్ హోదా లేని వారు కూడ ఎమ్మెల్యేను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితువు పలికారు. ఏవరి స్థాయి ఏమిటో తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఎమ్మెల్యే శిల్పా సేవా సమితికి స్థలాన్ని కబ్జాచేస్తున్నారని తప్పుడు వదంతులు చుస్తుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయని ఘాటుగా విమర్శించారు. హైకోర్టు తీర్పులో శాశ్వత కట్టాడాలు చేయరాదన్నారు. ఈసమావేశంలో వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణ, సన్నాల సాయిరామ్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# డబ్బులు దండుకోవడానికే మెడికల్ క్యాంపులు

**పత్తికొండ,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం వద్ద ఆదివారం కొత్తపల్లి శంకరయ్య ఆచారి ఆద్వర్యంలో పోలీసులు,విలేకర్లు,గ్రామ పంచాయతీ వర్కర్లకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకున్న వారికి కనీసం ట్యాబ్లెట్లు కూడా ఇవ్వకపోవడంతో ఇదేం మెడికల్ క్యాంపు అని వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారు ఆరోపిస్తున్నారు. శిబిరానికి చూపించుకోవడానికి వెళ్లిన పోలీసులు,విలేకర్లు తదితరులకు వచ్చిన వైద్యులు కనీసం రోగి సమస్య ఏమి ఏ వ్యాధితో భాదపడుతున్నాడు అని తెలుసుకోకుండ మందుల చీటి మీద నాలుగు మాత్రలు రాసి బయట తెచ్చుకోమని చెప్పి తగ్గకుంటే కిమ్స్‌కి రమ్మని చెపుతున్నారన్నారు. కిమ్స్‌కి పోతే అక్కడ కార్పొరేట్ వైద్యం అందించి వేలకు వేలు గుంజాలనే దురాశతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్య శిబిరానికి వచ్చిన వారు తెలుపుతున్నారు. ఇలాంటి తూతూమంత్రపు వైద్యశిబిరాలు ఎందుకని వైద్యశిబిరానికి వచ్చిన వారు,ప్రజలు మండిపడుతున్నారు.

# సిరి రైడర్ సీడ్‌తో..అధికదిగుబడి సాధ్యం..

**కర్నూలు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** రైతులకు సిరుల పంట అందించిన సిరి రైడర్ సీడ్స్‌నంకొట్కూరు, సిరి రైడర్ సీడ్‌తో రైతులకు అద్భుత ఫలితాలు అందాయని సిరిరైడర్స్ మనికంఠ ట్రేడర్స్ డీలర్ మురళీధర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం మండలపరిధిలోని మల్యాలలో సిరిరైడర్స్ సీడ్స్ వారి మొక్కజొన్న పంటలో అధిక గుబడిని సాంచిన రైతులను కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. జయరాం అనే రైతు తన ఎకరం 10 సెంట్ల పొలంలో సిరి రైడర్ సీడ్స్‌ను వేసి సుమారు 61 క్వింటాళ్ల గుబడిని సాంచి రికార్డు పంటను తీశాడన్నారు. ఈ సందర్భంగా ఆయన జయరాంను అభినంచారు. అలాగే కొంత మం రైతును కలిసి పంట గుబడలను గురించి మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో ఎన్నో కొత్తరకాల సీడ్స్ కంపెనీలు వస్తూ... రైతులను మభ్యపెడుతుంటాయి... కానీ రైతులు తమ పంట అక గుబడులను సాంచే విత్తనాలను మాత్రమే, బ్రాండ్ విత్తనాలను మాత్రమే తీసుకోవాలని సూచించారు. సిరి రైడర్స్ కంపెనీ ఈ సీడ్స్‌ను సుమారు 22 ఏళ్లుగా అంస్తుందన్నారు. ఇలాంటి నాణ్యమైన, ఎక్కువ అక గుబడులను అంంచే సీడ్స్‌లను మాత్రమే రైతులు ఎంచుకోవాలన్నారు. పెరిగిన పెట్టుబడలకు గాను నాణ్యమైన, ఎక్కువ గుబడిని అంంచే సీడ్స్‌లను మాత్రమే వాడాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిరి సీడ్స్ ఆర్ఎంకె అమర



నాథ్‌రెడ్డి, సిరిరైడర్స్ సీడ్స్ కంపెనీ ఎస్‌వో సుబ్బరాయుడు స్థానిక రైతులు చాంద్‌బాష,కమాల్‌బాష, నక్కలమద్దిలేటి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.